

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
ఖమ్మం
మంగళవారం | 28 నవంబర్ 2023 | www.navatelangana.com

అబద్ధాలు చెప్పడమే బీజేపీ పని

- బీజేపీ బీఆర్ఎస్‌లను ఓడించండి
- కార్నర్ మీటింగ్‌లో బస్తర్ ఎంపీ సంధీప్
- కనకయ్యను గెలిపించండి : పొంగులేటి



7లో...

3 వేల రూపాయలు మీ జీవితాలను మార్చలేవు

- పదవులు అమ్ముకునే వారికి ఓట్లేసి మోసపోవద్దు
- అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉంటేనే పేదలకు మేలు



12లో...



ఓటు హక్కును వినియోగించుకోవాలి

- పోలింగ్ కేంద్రాలు కాస్టింగ్ అమలు
- పోలింగ్ కేంద్రాల వద్ద కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు
- విలేకరుల సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్, సీపీ

నవతెలంగాణ-ఖమ్మం

జిల్లాలోని ఓటర్లు తమ ఓటు హక్కును ప్రశాంతంగా వినియోగించుకోవాలని అందుకు తగిన ఏర్పాట్లను జిల్లా యంత్రాంగం పూర్తి చేసిందని ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ విధిగా ఓటు వేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు 72 గంటల ముందు మంగళవారం సాయంత్రం 5 గంటల నుంచి క్యాంపెయిన్ బ్యాన్ పిరియడ్ సైలెన్స్ పిరియర్‌గా ఎన్నికల కమిషన్ పరిగణిస్తుందని ఆయా రాజకీయ పార్టీల అభ్యర్థులు మంగళవారం సాయంత్రంతో ప్రచారం ముగించాలన్నారు. 144 సెక్షన్ అమలులో ఉంటుందని, జిల్లాలో ఓటరు కాని వారు, పొలిటికల్ వర్కర్స్, క్యాంపెయినర్స్ తమ నియోజకవర్గం కాని వారు బయటకు వెళ్లిపోవాలని తెలిపారు. ఎలక్షన్ కమిషన్ నిబంధనల ప్రకారం పార్టీల అభ్యర్థులు నడుచుకోవాలన్నారు. నిబంధనల ఉల్లంఘనలపై చర్యలు చేపడుతామన్నారు. ఈ నెల 29న డిస్ట్రిబ్యూషన్ సెంటర్స్కు భద్రతతో సిబ్బంది, అధికారులు చేరుస్తారన్నారు. అక్కడి నుండి పోలింగ్ స్టేషన్లకు అదేవిధంగా జిల్లాకు 15 అడిషనల్ ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే

మిగతా 3లో...

ధన బలంతో వస్తున్న అభ్యర్థులను

చిత్తుగా ఓడించండి

ప్రజల కోసం పని చేస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థులను గెలిపించండి

- తూరు బాక కార్నర్ మీటింగ్‌లో పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందా కారత్



నవతెలంగాణ - దుమ్ముగూడెం

తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలు ధన బలం జనం బలానికి మధ్య జరుగుతున్నాయని అధికార, మదం ధన బలంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న పార్టీలకు చెందిన అభ్యర్థులను చిత్తుగా ఓడించి ప్రజల కోసం పనిచేసే సీపీఐ(ఎం)కి చెందిన ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించాలని సీపీఐ(ఎం) పొలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకారత్ అన్నారు. భద్రాచలం అసెంబ్లీ స్థానం నుండి సోమవారం సీపీఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి కారం పుల్లయ్య విజయాన్ని కాంక్షిస్తూ తూరుబాక కార్నర్ సెంటర్లో జరిగిన సభలో మాట్లాడారు. భద్రాచలం గడ్డపై పోరాటాలు నిర్వహించిన చరిత్ర సీపీఐ(ఎం)కే ఉందని అన్నారు. అమర జీవులు మాజీ శాసనసభ్యులు ప్రాంతమంత అమరజీవి మాజీ శాసనసభ్యులు కుంజా బొజ్జి, సున్నం రాజయ్యలు భద్రాచలం నియోజకవర్గం అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు పదవుల కోసమే ధన బలంతో వస్తున్నారని ప్రజాబలంతో వస్తున్న కారం పుల్లయ్య ను గెలిపిస్తే పేద, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం అనునిత్యం అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలే పరిష్కార ధ్యేయంగా అసెంబ్లీలో కోట్లాడుతారని అన్నారు. ప్రధానంగా ఆదివాసీల సాగు చేస్తున్న పోడు భూములకు సీపీఐ(ఎం) పోరాట ఫలితంగానే నేడు పట్టాలు వచ్చాయని నియోజకవర్గ అభివృద్ధి సీపీఐ(ఎం)తోనే సాధ్యం అని సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి కారం పుల్లయ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. అనంతరం తూరుబాక నుండి పర్ణశాల క్రాస్ రోడ్డు వరకు సుమారు 500 బైక్‌లతో ప్రచార ర్యాలీ నిర్వహించారు. సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు యలమంచి వంశీకృష్ణ అధ్యక్షతన జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సిపిఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్, మచ్చా వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీ మీడియం బాబురావు, సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు మాజీ డిసిసిబి చైర్మన్ యలమంచిలి రవికుమార్, జిల్లా కమిటీ సభ్యులు మర్మం చంద్రయ్య, మండల నాయకులు బొల్లి. సూర్య చంద్రరావు, శ్రీనుబాబు సత్యనారాయణ, బత్తుల వెంకటేశ్వర్లు, కంగాల రాంబాబు, గోవర్ధన్, ఖాదర్ బాబు, బైరెడ్డి సతీష్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



అభివృద్ధి అంటే రోడ్లు వేయడం కాదు...

ప్రజల జీవనంలో మార్పు రావాలి

- చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం తక్షణావసరం
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్
- ఎన్నికలను డబ్బుమయం చేస్తున్న పార్టీలను తిరస్కరించండి
- సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి



నవతెలంగాణ-సత్తుపల్లి

అభివృద్ధి అంటే రోడ్లు వేయడం కాదని, ప్రజల జీవన స్థితిగతుల్లో మార్పులు తీసుకురావడం అభివృద్ధని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ అన్నారు. సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి విజయాన్ని కోరుతూ సోమవారం సత్తుపల్లి, తాళ్లమడ, బేతుపల్లి, గంగారం గ్రామాల్లో జరిగిన మోటారుసైకిలు ర్యాలీలో పోతినేని పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం గంగారం సెంటరులో జరిగిన బహిరంగ సభలో సుదర్శన్ మాట్లాడారు. చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం లేకపోవడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై చర్చలు జరగడం లేదన్నారు. చట్టసభలు కేవలం తిట్టుకోవడానికి, ప్రజాధనం ఎవరెంత తిన్నారని వాదులాడుకోవడానికి తప్ప

మిగతా 3లో...

మాణిక్ సర్కార్ కు వీడ్కోలు

- మూడు రోజుల ఎన్నికల ప్రచారం ముగించుకొని తిరుగు పయనం

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

త్రిపుర మాజీ ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మూడు రోజుల ఎన్నికల ప్రచారం ముగించుకొని సోమవారం తిరుగు పయనం అయ్యారు. ఆయనకు స్థానిక సీపీఐ (ఎం) నేతలు కారల్ మార్క్స్ రచించిన "ఎస్సేస్ ఆన్ వాల్యు" పుస్తకాన్ని బహూకరించారు. రైల్వేస్టేషన్ కు వెళ్లి వీడ్కోలు పలికారు. వీరిలో సీపీఐ (ఎం) సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు, వి. లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేష్, నాయకులు నాగేశ్వరరావు ఉన్నారు.



నవతెలంగాణ 02
ఖమ్మం
మంగళవారం | నవంబర్ 28 2023 | www.navatelangana.com

అల్లిపురాన్ని అభివృద్ధి చేసి కాలనీలో ప్రతి చోటా రోడ్లు వేయించా...

- బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్

నవతెలంగాణ-ఖమ్మం/కార్పొరేషన్



అల్లిపురం గ్రామాన్ని అభివృద్ధి చేసి కాలనీలో ప్రతి చోటా రోడ్లు వేయించి కాలనీలో ప్రతి ఇంటికి పైప్లైన్ వేసి నల్లాలు పెట్టించానని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని 15వ డివిజన్‌లో పువ్వాడ అజయ్ కుమార్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను పలకరిస్తు బిఆర్ఎస్ పార్టీ అయిన కారు గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అల్లిపురం గ్రామాన్ని డెవలప్ చేసి కాలనీలో ప్రతి చోటా రోడ్లు వేయించి మీ కాలనీలో ప్రతి ఇంటికి పైపులు వేసి నల్లా పెట్టించానన్నారు. అద్భుతంగా అభివృద్ధి చేసినట్లు తెలిపారు. అల్లిపురం గ్రామానికి సబ్ స్టేషన్, వైకుంఠధామాలు ఏర్పాటు చేశానని, మీ భూములకు పట్టాలిచ్చినం.. మాన్యం భూముల పట్టాల సమస్య తొలగించిన.. మీ కార్పొరేటర్ల వల్ల ఏ పని కాదు.. మీ అజయ్ అన్న మంత్రిగా ఉన్నాడు కనుక పనులు అయినయని అన్నారు. ఇక్కడ కార్పొరేటర్ నా సోదరుడులా భావించి అన్ని పనులు చేసిపెట్టిన.. నాతో అన్ని పనులు చేయించుకొని... ఈ ఎన్నికల్లో నాకు హ్యాండ్ ఇచ్చి ఇంకో హ్యాండుకు ఓటేయమని చెప్తున్నారు ఇది న్యాయమా అని, నాకు చేయిచ్చి... చేయికి ఓటేయమని చెప్తున్నారని, నాకు న్యాయం చేయండి ప్రజలారా... దయచేసి కారు గుర్తుకు ఓటు వేయండి అని అన్నారు. ఇంతకంటే మరింత అభివృద్ధి చేసి చూపిస్తా. మన డివిజన్ ఇంకా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. నేను మీ ఊరికి ఇంత చేసిన, మీ కాలనీకి ఇంత అభివృద్ధి చేసిన.. మీకు అందుబాటులో ఉన్న.. మీ రెవెన్యూ సమస్యలు తీర్చిన, మీ కాలనీలో ఎస్సీ కాలనీకు సంబంధించిన భూముల సమస్యలను పరిష్కరించిన, మీకు అందుబాటులో ఉండి.. మీసమస్యలను పరిష్కరించిన అజయన్న గొప్పనా.. నా పక్కనే ఉండి పనులు చేయించుకుని ప్యాకేజీలకు అమ్ముడుపోయి వేరే పార్టీలోకి వెళ్లి నాకు అన్యాయం చేసిన వాళ్ళు మనకు అక్కర్లేదు అని, మీరంతా కారు గుర్తుకు ఓటువేసి నాకు న్యాయం చేయండి ప్రజలారా... ఒకసారి ఆలోచన చేయండి అని అన్నారు. వేరే పార్టీల వారు మీకు ఏమి పని చేయని వారు కావాలా... అన్ని నాదే అనుకుని మీకు పనులు చేసిన అజయ్ అన్న కావాలా ఆలోచన చేయండి అక్కాచెల్లెల్లారా.. మీరంతా నన్ను మరోసారి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపిస్తే.. ఈ ఐదు సంవత్సరాల చేసిన అభివృద్ధి కంటే... అంతకుమించి మీ ప్రాంతాన్ని అభివద్ధి చేసి మీకు ఎల్లవేళలా అండగా ఉంటా అని అన్నారు.

కేసీఆర్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించండి.

కేసీఆర్ ప్రభుత్వానికి ఓటు వేసి గెలిపించండి...అభివృద్ధి పథకాలు పొందండి అని బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. ఆదివారం రాత్రి ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 58వ డివిజన్ బిసి కాలనీలో వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ఇంటికి కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు రూ.లక్ష చెక్కును నేనే స్వయంగా ఇంటింటికీ తిరిగి డివిజన్ లోని ప్రతి ఇంటికి తీసుకుని వచ్చి రూ.లక్ష చెక్కును దోరేపల్లి శ్వేత తో వచ్చి ఇచ్చానని తెలిపారు. అభివృద్ధిని చూసి ఓటేయండని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి తనని గెలిపించాలని కోరారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్‌ను ప్రజలందరూ ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వ్యవసాయ మార్కెట్ చైర్ పర్సన్ దోరేపల్లి శ్వేత ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాచారి, విజయ, శంకర్ రాజు, విశ్వనాథ్ చారి, ఆరంపుల వీరభద్రం, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థికి రాగమయికి ఘన స్వాగతం

నవతెలంగాణ-తల్లాడ



తల్లాడ మండల కేంద్రంలో సోమవారం ఎన్నికల ప్రచారానికి వచ్చిన సత్తుపల్లి కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మట్ట రాగమయికి సిపిఐ, తెలుగుదేశం, కాంగ్రెస్ శ్రేణులు, ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్ట రాగమయి మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను ప్రజలు ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. 10 సంవత్సరాల కేసీఆర్ ప్రభుత్వాన్ని చూసాం ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు, మాయ మాటలు చెప్పి మళ్లీ అధికారం చేపట్టాలని కెసిఆర్ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు. డబ్బులు వెదజల్లి అధికారం పొందాలని ప్రయత్నిస్తున్న వారికి బ్రేకులు వేసి చేతి గుర్తుకు ఓటు వేసి ఇందిరమ్మ రాజ్యం తేవాలని పిలుపునిచ్చారు. తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సరికొండ లక్ష్మీ పద్మావతి, సర్పంచ్, దగ్గుల రఘుపతిరెడ్డి జక్కంపూడి కృష్ణమూర్తి, సిపిఐ, తెలుగుదేశం, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

పొంగులేటిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

టీపీసీసీ సభ్యులు రాయల నాగేశ్వరరావు

నవతెలంగాణ-నేలకొండపల్లి



కాంగ్రెస్ పార్టీ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి కులమత రాజకీయాలకతీతంగా ప్రతి ఒక్కరూ ఓట్లేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు కోరారు. సోమవారం మండలంలోని కొరట్లగూడెం గ్రామంలో పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ఆయన ఇంటి ఇంటికి వెళ్ళి విస్తృతంగా ప్రచారం చేశారు. ఈవీఎం మిషన్ల ద్వారా ఓటు వేసే విధానాన్ని ఓటర్లకు ఆయన వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం రాబోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎవరు అధైర్యపడవద్దని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే పేదల సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ప్రభుత్వ ఏర్పాటు అనతి కాలంలోనే కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజని, శాఖమూరి రమేష్, కొరట్లగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు కొత్తపల్లి సుబ్బారావు, మార్తి కోటి, భాజ శ్రీను, మార్తి వెంకటరామయ్య బాబు, మార్తి సురేష్, సుంకర భూచక్రవర్తి, బచ్చలకూరి వినోద్, బచ్చలకూరి నాగేశ్వరరావు, బచ్చలకూరి శ్రీకాంత్, బచ్చలకూరి భరత్ తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం

నవతెలంగాణ-నేలకొండపల్లి



మండలంలోని అప్పలనరసింహపురం, కట్టు కాచారం, కొంగర, రాయగూడెం, బుద్దారం, చెరువుమాదారం బైరవునిపల్లి, గువ్వలగూడెం గ్రామాలలో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఆధ్వర్యంలో సోమవారం దళిత కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ పాలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ పాపిట్ల సత్యనారాయణ మాట్లాడుతూ దళిత సామాజిక వర్గాల సమస్యలపై సీపీఐ(ఎం) పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం నిరంతరం పోరాడుతున్నారున్నారు. అన్ని వర్గాల ప్రజల కొరకు సైకిల్ యాత్ర మహా పాదయాత్ర చేసిన ఫలితంగా దళితుల అభివృద్ధి కోసం కొన్ని సంక్షేమ పథకాలు, దళిత బంధు మూడెకరాల భూమి, ఉచిత విద్యుత్, దళిత కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, లైట్స్ మౌలిక సదుపాయాలు వచ్చాయన్నారు. తమ్మినేని పాదయాత్ర కృషి ఫలితంగానే అనేక విజయాలు సాధించామన్నారు. పాలకులు దళితులకు సంక్షేమ పథకాలను అందని ద్రాక్షగా మిగిల్చారన్నారు. దళిత, గిరిజన బడుగు వర్గాల తరపున పోట్లాడే దమ్మున్న నాయకుడు తమ్మినేనని అందుకే మన వర్గ ప్రజలంతా ఆయన గుర్తయిన సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి గెలిపించి అసెంబ్లీలోకి పంపినప్పుడే ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మండల ఉపాధ్యక్షుడు పెద్దపాక భాస్కరరావు, భాషపొంగు మధు, చుంచు మహేష్, చుంచు యాకూబ్, విక్రమ్, చింటు, తదితరులు పాల్గొన్నారు.

పాలడుగు భాస్కర్ సతీమణి, కుమార్తె ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బోనకల్



మండల పరిధిలోని జానకిపురం, పెద్ద బీరవల్లి, బోనకల్ దళిత కాలనీలలో సీపీఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ సతీమణి సునీత, కుమార్తె సంఘవి ఆదివారం రాత్రి, సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. దళిత కాలనీలోనే ఇంటింటికి వెళ్లి పాలడుగు భాస్కర్‌కు ఓట్లు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాలడుగు భాస్కర్ కార్మికుల, కార్షకుల, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత 30 ఏళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తున్నాడని తెలిపారు. నిస్వార్థంగా, నిజాయితీగా ప్రజల కోసం పనిచేస్తున్న పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలని వారు కోరారు. మధిర నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క బీఆర్ఎస్ అభ్యర్థి లింగాల కమల్ రాజు డబ్బు సంచులతో ఓటర్లను కొనుగోలు చేసేందుకు గ్రామాలలో తిరుగుతున్నారని అటువంటి వారిని గెలిస్తే వారి అభివృద్ధి చూసుకుంటారని, ప్రజల అభివృద్ధి, ప్రజా సమస్యల గురించి పట్టించుకోరన్నారు. మధిర నియోజకవర్గంలో పేరుకుపోయిన ప్రజా సమస్యలన్నింటినీ శాసనసభలో పోరాడి పరిష్కారం చేయగలిగిన దమ్ము, ధైర్యం, పోరాట స్ఫూర్తి పాలడుగు భాస్కర్ కే ఉంది అన్నారు. మల్లు భట్టి విక్రమార్క 15 సంవత్సరాల నుంచి ఎమ్మెల్యేగా లింగాల కమల్ రాజు నాలుగేళ్లుగా జిల్లా పరిషత్ చైర్మన్‌గా ఉన్నారని, ఏనాడైనా ప్రజా సమస్యల గురించి పట్టించుకున్నారా, అటువంటివారిని గెలిపించటం వలన దళితుల బతుకులు మారవన్నారు. దళితులు నిత్యం సమస్యలతో కొట్టుమిట్టాడవలసిందే అన్నారు. ఎమ్మెల్యేగా భాస్కర్ గెలిస్తే దళిత, గిరిజన హక్కుల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజాబలంతో బయట, ఎమ్మెల్యేగా శాసనసభలో పోరాటం చేస్తారన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఏసుపోగు బాబు, కర్లకుంట నరేష్, ఉప్పర శ్రీను, ఉప్పర మరియమ్మ దారేల్లి ఏసోబు ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు జీవన్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీపీ నాయక్

నవతెలంగాణ-బోనకల్



భారతీయ జనతా పార్టీలో కీలక నేతగా కొనసాగుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన బోనకల్ గ్రామానికి చెందిన యువ నాయకుడు బీపీ నాయక్ బిజెపికి రాజీనామా చేశారు. గత కొంతకాలంగా పార్టీలో ఏర్పడిన అనిశ్చితి వాతావరణం, పార్టీ కార్యకర్తలకు, సిద్ధాంత వ్యతిరేకంగా తీసుకుంటున్న నిర్ణయాల పట్ల, బీఆర్ఎస్‌తో బహిరంగ దోస్తీ కారణంగా మనస్థాపంతో పార్టీకి గుడ్ బై చెప్పినట్లు ఆయన ప్రకటించారు. గాంధీభవన్‌లో జాతీయ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు, రాజస్థాన్ రాష్ట్ర డిప్యూటీ ముఖ్యమంత్రి సచిన్ పైలెట్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సచిన్ పైలట్, బీపీ నాయక్‌కు కాంగ్రెస్ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బీపీ నాయక్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. కాంగ్రెస్ మధిర అభ్యర్థి భట్టి విక్రమార్క విజయం కోసం నిరంతరం పనిచేస్తానన్నారు.



మాచర్ల భారతి విజయాన్ని కాంక్షిస్తూ నేడు బైక్ ర్యాలీ

నవతెలంగాణ-తల్లాడ

సీపీఐ(ఎం) సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మాచర్ల భారతీ విజయాన్ని కాంక్షిస్తూ ఈనెల 28న మంగళవారం తల్లాడ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నామని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి అయినాల రామలింగేశ్వరరావు సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సిఐటియు జాతీయ నాయకులు సాయిబాబా ర్యాలీలో పాల్గొంటారని, ఉదయం 10 గంటలకు సీపీఐ(ఎం) శ్రేణులు దొడ్డ కృష్ణయ్య భవన్ వద్దకు చేరుకోవాలని తెలిపారు.

ఖమ్మంలో అరాచక అవినీతి పాలనను తరమి కొట్టాలి

ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలో అరాచక అవినీతి పాలన తరమి కొట్టాలని ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలోని 53, 54వ డివిజన్లలో వీడియోస్ కాలనీ, గట్టయ్య సెంటర్, టిడిపి కార్యాలయం వరకు ర్యాలీ స్థానిక నాయకులు మిక్కిలినేని మంజుల నరేందర్, కాంగ్రెస్, టిడిపి, సీపీఐ పార్టీల నాయకులు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోట్ల నాగేశ్వరావు, జిల్లా పార్టీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్, మిక్కిలినెని నరేంద్ర, రఫీదా బేగం ముస్తఫా, నల్లమల్ల రంజిత్, డివిజన్ కాంగ్రెస్, టిడిపి, సిపిఐ పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

మొదటిపేజీ తరువాయి

ఓటరు స్లిప్పులను 97.70 శాతం పంపిణీ చేశామని మరో 127,962 సిప్పులు బీఎల్ ఓల దగ్గర ఉన్నాయని, ఎవరైనా ఇతర ప్రాంతాలకు తరలి వెళ్లినా మరో ప్రాంతానికి ఇల్లు మారినా తమ ఓటును వినియోగించుకోవడం కోసం పోలింగ్ స్టేషన్ల వద్ద బీఎల్ఎలను తమ గుర్తింపు కార్డులతో సంప్రదిస్తే వారు ఓటు వేయడానికి సహకరిస్తారన్నారు. జిల్లాలోని 1456 పోలింగ్‌కే కేంద్రాల్లో ఇప్పటికే 1400 కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు, వెబ్కాసింగ్ ద్వారా పర్యవేక్షణ చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలింగ్ కేంద్రాలకు వంద మీటర్ల దూరం నుంచి భద్రత కట్టుదిట్టం ఉంటుందని పోలింగ్ కేంద్రాలకు సెల్ఫోన్లు అనుమతి లేదన్నారు. కేవలం విధుల్లో ఉన్న పోలింగ్ అధికారులు, సిబ్బంది మాత్రమే ఫోన్లు వినియోగిస్తారని ఓటు వేయడానికి వెళ్లే వ్యక్తుల ఫోన్లను అమమమతించరన్నారు. ఓటింగ్ అనంతరం ఈవీఎంలను కౌంటింగ్ కేంద్రాలకు తరలించి భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ నెల 29, 30న అన్ని స్కూళ్ళు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలకు సెలవు దినాలుగా ప్రకటిస్తున్నామన్నారు. ఎన్నికల విధుల్లో సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా అన్ని చర్యలు తీసుకున్నామని, జిల్లాలో ధైర్యంగా ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. పోలీస్ కమిషనర్ విష్ణు యస్. వారియర్ మాట్లాడుతూ ఎన్నికల విధులకు కేంద్ర బలగాలు, సీఆర్పీఎఫ్ సిబ్బంది జిల్లాకు చేరుకున్నాయని, అవి కాకుండా మధ్యప్రదేశ్ నుంచి 1200 మందికి పైగా హొంగార్డులను ఎన్నికల విధులకు జిల్లాకు రప్పించామని, ఇప్పటికే చెకోపోస్టులు ఏర్పాటు చేసి ముమ్మర తనిఖీలు నిర్వహించామని తెలిపారు. ఫ్లయింగ్ స్క్వాడ్లలో పోలీస్ సిబ్బంది విధులు నిర్వర్తిస్తున్నారని, మైక్రో అబ్జర్వర్లు అందుబాటులో ఉన్నారని, సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లను గుర్తించి పటిష్ట భద్రతా చర్యలు తీసుకున్నామన్నారు.

2018లో జరిగిన ఎన్నికల్లో రూ. 3 కోట్ల నగదు సీజ్ చేశామని, ప్రస్తుతం ఇప్పటి వరకు రూ. 13 కోట్ల నగదు సీజ్ చేసి ఎన్నికల కోసం డబ్బులు తరలిస్తున్న ఆధారాలతో ఎఫ్ఎస్ఐఆర్లు నమోదు చేశామన్నారు. ఇప్పటికే ఎన్నికల్లో విధుల్లో ఉన్న పోలీస్ సిబ్బంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. జిల్లాలో 144 సెక్షన్ అమలులో ఉందని అయిదుగురి కంటే ఎక్కువ ఎక్కడ గుమికూడినా నిబంధనల అతిక్రమణ కింద చర్యలు తీసుకుంటామన్నారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు తీసుకున్నామని ఏదైనా ఘటన జరిగిన వెంటనే మీడియా, సోషల్ మీడియాలో ట్రోల్ చేయకుండా సంబంధిత అధికారులను నిర్ధారించుకున్న అనంతరమే ప్రసారం చేయాలని అధికారులు అందరు అందుబాటులో ఉంటారన్నారు. ఇప్పటి వరకు ఎన్నికలకు సంబంధించి 31 ఎఫ్ఎస్ఐఆర్ లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

టపాసులు కాలుస్తుండగా యువకుడికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-పినపాక

దీపావళికి తెచ్చిన టపాసులు మిగిలి ఉండగా వాటిని కాల్చే క్రమంలో ఓ యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే గడ్డంపల్లిలో కొమరం వినయ్ కుమార్ టపాసులు కాల్చుతుండగా చేతిలో బాంబు పేలడంతో తీవ్ర గాయాలయ్యాయి. మణుగూరు ఏరియా హాస్పిటల్ కు తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు.

పోలీసుల ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్

నవతెలంగాణ-పినపాక

ఎన్నికల్లో వివాదాలు తావు లేకుండా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామని ఈ బయ్యారం సీఐ శివప్రసాద్ తెలియజేశారు. సోమవారం పినపాక మండలం మల్లారంలో ఏడూళ్ళ బయ్యారం పోలీస్ ఆధ్వర్యంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై సతీష్ మాట్లాడుతూ... ఎన్నికలు శాంతియుతంగా జరిగేటట్టు అందరూ సహకరించాలని కోరారు. ముఖ్యంగా యువత ఎన్నికలపై ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. మద్యం దుకాణాలు (బెల్ట్ షాపులు) మధ్య అమ్మకాలు చేపడితే కేసులు నమోదు చేస్తామని దుకాణదారులను హెచ్చరించారు. ఆదివాసీ గ్రామాల్లో సైతం తిరుగుతూ ఎన్నికలపై అవగాహన కల్పించామని తెలిపారు. కొత్త వ్యక్తులు గ్రామాల్లో సంచరిస్తే వివరాలను తెలపాలని కోరారు. పోలీసు వ్యవస్థకు సహకరించాలని ఈ సందర్భంగా కోరారు.

రేగా గెలుపుతోనే అభివృద్ధి సాధ్యం

తెల్లం భాస్కర్

నవతెలంగాణ-గుండాల



రేగా కాంతారావు గెలుపుతోనే పినపాక నియోజకవర్గంలో అభివృద్ధి సాధ్యమని గుండాల బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం భాస్కర్ అన్నారు. ఈ మేరకు సోమవారం భాస్కర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మ్యానిఫెస్టోపై, అసెంబ్లీ ఎన్నికల బ్యాలెట్ నమూనాపై ఓటర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలనలో గుండాల మండలంలో సీసీ రోడ్లు, వాగులపై వంతెనలు, ప్రధాన చెరువులకు మరమ్మతులు, మిషన్ భగీరథ నీళ్ళు అందిచడం, కల్యాణ లక్ష్మి, తదితర పథకాలు, పింఛన్లు వంటి 18 రకాల సంక్షేమ పథకాలు ప్రజల చెంతకు చేరాయని అన్నారు. బారాస ప్రభుత్వం ఇచ్చిన ట్రైకార్ లోన్లు, గిరి వికాసం, దళిత బంధు పథకాలతో గిరిజన, హరిజన నిరుపేద కుటుంబాల్లో వెలుగులు నింపాయని చెప్పుకొచ్చారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలిపిస్తే గుండాల ఏజెన్సీ ప్రాంతంలో అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు మరిన్ని సంక్షేమ పథకాలు చేరువవుతాయని తెలిపారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రేగా కాంతారావు కారు గుర్తుకు ఓటు వేసి ప్రజలు గెలిపించాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో బారాస బీసీ, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం రమేష్, నిట్ట రాములు, యువజన మండల అధ్యక్షుడు సయ్యద్ అజ్జు, మండల నాయకులు గడ్డం వీరన్న, ప్రమోద్, గుర్రం రాములు, గంగదరి నాగన్న, తిరుకోవళ్లూరి రాము, మొక్క సమ్మక్క, కౌసల్య, భూపెల్లి లలిత, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

విలువైన యంత్రాలు తడిసి నష్టపోతున్న పట్టింపు లేని యాజమాన్యం

సీఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు

నవతెలంగాణ-ఇల్లందు

ఏరియా వర్క్ షాప్ లో షెడ్ల రేకులు పగిలిపోయి వర్షం వచ్చినప్పుడు అంతా తడిసిపోతోంది. లక్షరాది రూపాయల యంత్రాలు పనిచేయకుండా పోతున్నా సింగరేణి యాజమాన్యము ఎలాంటి నష్ట నివారణ చర్యలు చేపట్టకపోవడం సరైనది కాదని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహారావు విమర్శించారు. స్థానిక కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో మాట్లాడారు. అనేకసార్లు దీనిపై కార్మికులు అడుగుతున్నా కూడా యజమాన్యం నెమ్మకు నీరెత్తినట్లు వ్యవరిస్తున్నదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. టెక్నీషియన్లకు గతంలో హెల్పర్లు ఉండేవారని వారి స్థానంలో ట్రైనీస్‌ని కొంతకాలము ఇచ్చారని ఇప్పుడు వారు కూడా లేకుండా పని చేయిస్తున్నారని అన్నారు. టెక్నీషియన్స్ ఇబ్బంది పడుతున్నారని వెంటనే వారికి హెల్పర్స్‌ను ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచి కార్యదర్శి ఎండి అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు ఆదెమ్మ మృతి

నివాళులు అర్పించిన జిల్లా కార్యదర్శి కనకయ్య

నవతెలంగాణ - అశ్వారావుపేట



అశ్వారావుపేట మండలం పండు వారిగూడెంనకు చెందిన సీపీఐ(ఎం) సీనియర్ సభ్యురాలు సీసం ఆదెమ్మ(90) సోమవారం వయోభారంతో మృతి చెందింది. సమాచారం తెలుసుకున్న జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ఆమె మృతదేహం పై పార్టీ పతాకం కప్పి నివాళులు అర్పించారు. ముందు తరం ఉద్యమ వారసులను కోల్పోవడం పార్టీకి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేసారు. ఆదెమ్మ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా కార్యదర్శి రవి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుల్లయ్య,జిల్లా కమిటీ సభ్యులు చిరంజీవి, ఎమ్మెల్యే అభ్యర్థి అర్జున్ రావు పాల్గొన్నారు.

అభివృద్ధి అంటే రోడ్లు వేయడం కాదు...

మొదటిపేజీ తరువాయి



ప్రజల గురించి చట్టసభల్లో చర్చలు జరగక పోవడం బాధాకరమన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో చట్టసభల్లో కమ్యూనిస్టుల ప్రాతినిధ్యం ఉండాల్సిన తక్షణ అవసరం ఏర్పడిందన్నారు. బూర్జువా పార్టీలకు ధన బలముంటే, కమ్యూనిస్టులకు ప్రజాబలం ఉందని సుదర్శన్ స్పష్టం చేశారు. ప్రజల గురించి ఆలోచన చేసేవారు కేవలం కమ్యూనిస్టులు మాత్రమేనన్నారు.

ఎన్నికలను డబ్బుమయం చేస్తున్న పార్టీలను తిరస్కరించండి

: సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి

సీపీఐ(ఎం) సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి మాట్లాడుతూ బూర్జువా పార్టీలు ఎన్నికలను డబ్బుమయం చేస్తున్నాయని, ఎన్నికలను డబ్బుమయం చేసే పార్టీలను ప్రజలు తిరస్కరించాలని భారతి ప్రజలను కోరారు. నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ఆ నినాదాలను గాల్లోకి వదిలేసిందని విమర్శించారు. డిగ్రీ పట్టాలు అందుకొని వస్తున్న యువతకు ఉద్యోగాలను కల్పించడంలో కేసీఆర్ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందన్నారు. పేదలకు డబుల్ ఇండ్లు లేవన్నారు. కేవలం ప్రజలను మభ్యపెడుతూ మోసపూరిత మాటయమాటలతో ప్రజలను నమ్మిస్తూ కేసీఆర్ గత రెండు ఎన్నికల్లో అధికారంలోకి వచ్చాడన్నారు. మళ్లీ అవే నినాదాలతో మళ్లీ ఎన్నికల్లోకి కేసీఆర్ దిగారన్నారు. ఆయన మాయమాటలు విని ప్రజలు మోసపోవద్దని భారతి ప్రజలను కోరారు. పదవులున్నా, లేకున్నా నిత్యం ప్రజా సమస్యలపైనే కమ్యూనిస్టులు నిరంతర ఉద్యమాలు చేస్తూనే ఉంటారని భారతి అన్నారు. ప్రజల పక్షపాతి అయిన సీపీఐ(ఎం) ఎన్నికల గుర్తు సుత్తీ కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లేసి గెలిపించాలని ఈ సందర్భంగా భారతి ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు మాదినేని రమేష్, మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి రావుల రాజబాబు, కొలికపోగు సర్వేశ్వరరావు, బాల బుచ్చయ్య, రవి, రమేష్, వెంకట్రావ్, బండి వేలాద్రి, రామకృష్ణ, కుమారస్వామి, సైదా, బడేమియా, ఐద్వా నాయకురాళ్లు జాజిరి జ్యోతి, పాకలపాటి ఝాన్సీ, చెరుకు కుమారి, చావా కవిత, తెనాలి పుష్ప, బండ బసవమ్మ, డీవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పఠాన్ రోష్ని పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన ఆనందపురం సర్పంచ్

నవతెలంగాణ-అశ్వాపురం

మండల పరిధిలోని ఆనందాపురం గ్రామపంచాయతీ సర్పంచ్ వూసా జ్యోతి, ఆమె భర్త మాజీ ఎంపీపీ వూసా అనిల్ కుమార్ సోమవారం పినపాక కాంగ్రెస్ అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పాయం వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అయితే గత కొంతకాలంగా వీరు బిఆర్ఎస్ పార్టీలో చురుగ్గా పనిచేశారు.



పువ్వాడ గెలుపును కాంక్షిస్తూ వసంత లక్ష్మి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం

బీఆర్ఎస్ ఖమ్మం అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ హ్యాట్రిక్ విజయాన్ని కాంక్షిస్తూ గెలుపే లక్ష్యంగా ఖమ్మం నగరంలో 56వ డివిజన్ లో కార్పొరేటర్ పైడిపల్లి రోహిణి సత్యనారయణ ఆధ్వర్యంలో అజయ్ కుమార్ సతీమణి పువ్వాడ వసంత లక్ష్మీ ఇంటింటికీ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధికి అహంకారానికి జరిగే పోరులో అభివృద్ధి వైపు నిలవాలని కోరారు. ఖమ్మం నగరాన్ని ఇంత అద్భుతంగా తీర్చిదిద్దిన అజయ్ కుమార్‌కి అండగా నిలవాలని కోరారు. కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ నగర మహిళా కమిటీ ఇన్చార్జి కోల్లు పద్మ, డివిజన్ మహిళ నాయకురాలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను పట్టుకో కరెంటుని ముట్టుకొని చూడు - మాడి మసైపోతావ్ కేసీఆర్

- కాంగ్రెస్ మధిర అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క

నవతెలంగాణ-బోనకల్

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నీకు దమ్ముంటే కాంగ్రెస్‌ను పట్టుకో, కరెంటును ముట్టుకొని చూడు మాడి మసైపోతావ్ కేసీఆర్ అంటూ కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క సవాల్ విసిరారు. మండల పరిధిలోనే తూటికుంట్ల లక్ష్మీపురం గోవిందాపురం చిరునవ్వుల చిరునోముల చొప్పకట్లపాలెం ముష్టికుంట గ్రామాలలో సోమవారం భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభలలో భట్టి విక్రమార్క మాట్లాడారు. కాంగ్రెస్ ఉంటేనే కరెంటు వచ్చిందన్నారు. ఉచిత కరెంటు ఇచ్చిన చరిత్ర కాంగ్రెస్‌దని, ఆ పేటెంట్ కాంగ్రెస్‌కు ఉందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాలి దుర్గారావు జెడ్పిటిసి మోదుగు సుధీర్ బాబు, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు నన్నకు నాగేశ్వరరావు, ఎర్రంశెట్టి సుబ్బారావు, ములకారపు రవి, గూడ నరసయ్య శాస్త్రి, పిల్లలమర్రి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కాంగ్రెస్ సునామీ రాబోతుంది

కాంగ్రెస్ ఖమ్మం అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు

నవతెలంగాణ-ఖమ్మం

తెలంగాణలో కాంగ్రెస్ సునామీ రాబోతుందని, 80 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించబోతుందని మాజీ మంత్రి, ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మంలోని 20 డివిజన్‌లో నాయకులు మందడపు లక్ష్మి మనోహర్, దొడ్డ అశోక్ బాలతో పాటు కాంగ్రెస్, సిపిఐ, టిడిపి పార్టీల నాయకులు కలిసి. తుమ్మల విజయాన్ని ఆకాంక్షిస్తూ ర్యాలీలో మహిళలు, యువకులు, అధిక సంఖ్యలో తుమ్మల నాగేశ్వరరావుకి జన నీరాజనం పలికారు. ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ తెలంగాణ లో కాంగ్రెస్ సునామీ రాబోతుందని, 80 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించబోతుందని, ఖమ్మంలో నలభై నుంచి యాభై వేల మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు తుపాకుల యలగొండిస్వామి, చావా నారాయణరావు, డివిజన్ కాంగ్రెస్, సిపిఐ, టిడిపి పార్టీల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నవతెలంగాణ-మధిర

మధిర భట్టి విక్రమార్క క్యాంప్ కార్యాలయంలో సోమవారం నాగవరప్పాడు మాజీ సర్పంచ్ చావలి రామరాజు, తోకా రామారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు సూరశెంట్టి కిషోర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్‌కి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు జింకల ఆంజనేయులు, తోకా సుబ్బయ్య, చల్లా వెంకటకృష్ణ , మచ్చు నాగేశ్వరరావు, తోకా వెంకయ్య,చావలి రాజారావు, తోకా కృష్ణ తదితరులు సీఎల్పీ లీడర్ మధిర నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు భట్టివిక్రమార్కసతీమణి అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందినివిక్రమార్క సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

ఖమ్మంలో ఘనంగా కార్తీకపౌర్ణమి పూజలు

ఖమ్మం కార్పొరేషన్ : ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 26వ డివిజన్ ఎస్పీ ఆఫీసు రోడ్డు సుగ్గుల వారి తోటలో వేచి ఉన్న శ్రీ అన్నపూర్ణాంబ సమేత శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి వారి దేవాలయంకి సోమవారం భక్తులు పోటెత్తారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా ఖమ్మం పట్టణంలోని పలు దేవాలయంలో భక్తులు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, కమిటీ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు న్యాయం

- పొంగులేటి మాతృమూర్తి ఆశీస్సులు తీసుకున్న రాగమయి
- గ్రామాల్లో ప్రచారం

నవతెలంగాణ-కల్లూరు



పేదలకు న్యాయం జరగాలంటే అది కాంగ్రెస్‌తోనే సాధ్యపడుతుందని కాంగ్రెస్ సత్తుపల్లి నియోజకవర్గ అభ్యర్థి మట్టా రాగమయి అన్నారు. సోమవారం మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో పొంగులేటి మాతృమూర్తి ఆశీస్సులు తీసుకొని ప్రచారం మొదలుపెట్టారు. నారాయణపురం, కొర్లగూడెం గ్రామాల్లో మట్టా రాగమయికి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గ్రామ కూడళ్లల్లో ఆమె మాట్లాడారు. గత పది సంవత్సరాలుగా అధికారం చేపట్టిన బిఆర్ఎస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపిస్తే కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేసి చూపిస్తామన్నారు. నిత్య ప్రజల్లోనే ఉండి ప్రజాసేవ చేస్తానని తనకు వచ్చిన ఎమ్మెల్యే జీతాన్ని సైతం పేద ప్రజలకు ఉపయోగిస్తామన్నారు. తాము పేదలతోనే ఉంటూ తాము పేదలమేనని పేదల పక్షాన నిలబడి సేవలందిస్తామన్నారు. ఈనెల 30వ తేదీన జరగనున్న పోలింగ్‌లో బ్యాలెట్‌లో హస్తం గుర్తుకే ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి, కాంగ్రెస్, సిపిఐ, తెలుగుదేశం కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సండ్ర వెంటే మేమంతా

- 250 కుటుంబాలు బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-కల్లూరు



సండ్ర వెంకటవీరయ్య వెంటే మేమంతా ఉంటామని బీఆర్ఎస్‌లో చేరిన కుంటుంబాలు తెలిపాయి. సోమవారం పట్టణంలో ఏకలవ్య కాలనీవాసులు 250 కుటుంబాలు మూకుమ్మడిగా కాటేపల్లి రజనీకాంత్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ సత్తుపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. సోమవారం సండ్ర వెంకట వీరయ్య వారందరికీ బిఆర్ఎస్ పార్టీ కండవాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ... ఇప్పటి వరకు ఎంతో అభివృద్ధి చేశానని తప్పకుండా మీకు ఇచ్చిన హామీలు నెరవేర్చి మీ రుణం తీర్చుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, మండల యూత్ అధ్యక్షులు పెడగంటి రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కొరకప్పు ప్రసాద్, ఆర్యవైశ్య ప్రముఖులు గుర్రం శ్రీనివాసరావు, మోటమర్రి ప్రభాకర్‌రావు, మోటమర్రి శ్రీనివాసరావు, పోట్రు కిరణ్ కుమార్, కొండూరు కిరణ్ కుమార్, పెద్దబోయిన దుర్గాప్రసాద్, కొదమసింహం వంశీ, అంజి, బాలసాని లక్ష్మణరావు, పుట్టబంతి వెంకటనారాయణ, దుర్గారావు, శ్రీనివాసరావు, వెంకయ్య, రవి, హనుమంతరావు, పద్మ, కుమారి, తిరుపతమ్మ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

తమ్మినేని విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఖమ్మం రూరల్



సీపీఐ(ఎం)పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ మండలంలోని పలు గ్రామాల్లో సీపీఐ(ఎం) శ్రేణులు ఆయా గ్రామాల శాఖల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి నిజాయితీపరులకే పట్టం కట్టాలని, 50 ఏళ్లుగా జెండా మార్చని తమ్మినేనికే ఓటు వేయాలని, తమ్మినేని నిజాయితీని, ఎర్రజెండా చరిత్రను ప్రజలకు తెలుపుతూ ఈవీయంలో ఐదవ నెంబర్‌లో ఉన్న సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నిజాయితీ పరులను గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు డాక్టర్ బత్తినేని వెంకటేశ్వరరావు, సిద్ధినేని కోటయ్య, తమ్మినేని తనయుడు సంఘమిత్ర, నండ్ర ప్రసాద్, ఉరడీ సుదర్శన్ రెడ్డి, పి.సంగయ్య, పి.మోహన్‌రావు, తోట పెద్ద వెంకటరెడ్డి, నందిగామ కృష్ణ, యండపల్లి వెంకట్రామయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, యామిని ఉపేందర్, పెండ్యాల సుమతి, తమ్మినేని వెంకట్రావు, కోటి శ్రీనివాస్, వరగాని మోహన్ రావు, కత్రం ఉపేందర్, కిరణ్, పాషా, వీరభద్రం, సాగర్, గాయత్రీ, తాటి వెంకటేశ్వర్లు, లాల్ బాబు, దుండిగల నాగయ్య, వెంకటేశ్వర్లు, శానం వీరబాబు, బాలరాజు, ముత్తయ్య, వేల్పుల నరేష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మధిర

సీపీఐ(ఎం) మధిర అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ వంగవీడు గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మధిర మండల కార్యదర్శి మందా సైదులు మాట్లాడుతూ సీపీఐ(ఎం) శాసనసభ్యులు ప్రజలకు అందుబాటులో ఉండి నిత్యం ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేశారని మళ్ళీ అవకాశం ఇస్తే పాలడుగు భాస్కర్ కూడా ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేస్తారని అన్నారు. పదవుల కోసం డబ్బు కోసం ఎన్నికల్లో పోటీ చేసే నాయకుల్ని కాకుండా ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిజాయితీగా పనిచేసే సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓట్లు వేయాలని విజ్ఞప్తిచేశారు. నియోజకవర్గంలో సీపీఐ(ఎం) పట్ల అభ్యర్థి పాలడుగు భాస్కర్ పట్ల సానుకూల వాతావరణం రావడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో సీపీఐ(ఎం) నాయకులు పాలడుగు సుధాకర్, కుక్క మోహన్, నాయుడు శ్రీరాములు, వడ్రానపు మధు, కనకపుడి శ్రీను ,మిరియాల నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) నాయకులు పాల్గొన్నారు.

వల్లభిలో పాలడుగు కుటుంబ సభ్యులు ప్రచారం

నవతెలంగాణ-ముదిగొండ



సిపిఐ(ఎం) మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మండలపరిధిలో సోమవారం వల్లభిలో పాలడుగు కుటుంబసభ్యులు ఇంటింటా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలడుగు భాస్కర్ సతీమణి సునీత, కుమారుడు రాహుల్, కుమార్తె సంఘవి కరపత్రాలు అందిస్తూ పాలడుగు భాస్కర్ గుర్తు సుత్తికొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను వారు కోరారు. ప్రజల మధ్య తిరిగే నాయకులు భాస్కర్‌ను ఎన్నుకుంటే ప్రజాసమస్యల పరిష్కారానికి మార్గం లభిస్తుందన్నారు. ప్రజలను నమ్ముకున్న భాస్కర్‌ను గెలిపించి, డబ్బులను నమ్ముకునే బూర్జువ పార్టీల అభ్యర్థులను ఓడించాలని భాస్కర్ సతీమణి సునీత అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్, సిపిఐ(ఎం) జోన్ కమిటీ కన్వీనర్ టిఎస్ కళ్యాణ్, మండల నాయకులు కందిమల్ల తిరుపతి, పంద్రకోల రాంబాబు, బాణాపురం, పెద్దమండవ గ్రామశాఖ కార్యదర్శులు చింతకాయల రామారావు, మాదారపు శ్రీనివాసరావు, గ్రామ నాయకులు వత్సవాయి సైదులు,ఏసు వెంకటనారాయణ, తేజవత్ వెంకటేశ్వర్లు, మేడి రవి తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు

నవతెలంగాణ-మధిర

మధిర మండలం నాగవరపాడు గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 15 కుటుంబాల వారు సోమవారం బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ నాగవరపాడు సర్పంచ్ మోరబోయిన నాగమణి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మండల నాయకులు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావూరి శ్రీనివాసరావు,చిత్తరు నాగేశ్వరరావు, రంగిశెట్టి కోటేశ్వరరావు, కటికల వెంకట సత్యనారాయణ రెడ్డి,మోరుబోయిన ప్రసాదు, మోరబోయిన కోటేశ్వరరావు, ఎంపీటీసీ తోక రాజరాజేశ్వరి, గ్రామశాఖ అధ్యక్షులు సుబ్బారావు, రావూరి రామారావు, జిల్లేపల్లి బాబురావు, వెల్లంకి నరసింహారావు, మోరబోయిన మురళి, జడ కాశి, జింకల ఆంజనేయులు, తోక వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ఖమ్మం
05
మంగళవారం | నవంబర్ 28, 2023 | www.navatelangana.com



నిత్యం ప్రజల్లో ఉండేవారిని గెలిపించండి

సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం

నవతెలంగాణ-ఖమ్మంరూరల్

నిత్యం ప్రజల్లో ఉండి వారి కష్టసుఖాల్లో భాగస్వాములయ్యే వారిని గెలిపించాలని పాలేరు సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. మండలంలోని సత్యనారాయణపురం, తాల్లేసుతండా, ముత్తగూడెం, ఆరెకోడు, ఆరెకోడుతండా గ్రామాల్లో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా పలు రోడ్‌షోలలో తమ్మినేని మాట్లాడుతూ బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు బడా కాంట్రాక్టర్లని, డబ్బుల సంచులతో ప్రజలను ప్రలోభపెట్టి ఓట్లు కొంటున్నారని, అలాంటి వారికి తగురీతులో సమాధానం చెప్పాలని ప్రజలను కోరారు. 50 ఏళ్లుగా పట్టిన జెండాను విడవకుండా ఒకే పార్టీలో ఉన్న తనను తన చరిత్రను, ఎర్రజెండా చరిత్రను చూసి ఓట్లు వేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఒక గుర్తుపై గెలిచి అధికారం ఎవరి పక్షాన ఉంటే ఆ పార్టీలోకి చేరిన నాయకులని, మరలా వారిని గెలిపిస్తే అధికార పార్టీ పక్షాన చేరతారని అందుకే వారిని ఓడించాలని ప్రజలకు సూచించారు. తనను గెలిపిస్తే జీవితాంతం ఎర్రజెండా నీడలోనే ఉంటానని తెలిపారు. ధన రాజకీయం ముందు నిజాయితీ ఓడిపోవద్దని, నిజాయితీపరులకే పట్టం కట్టాలని కోరారు. పాలేరు ప్రజలు చైతన్యవంతులని ఆలోచించి ఓటు వేయాలని ప్రజలను కోరారు. తమ్మినేనికి పలు గ్రామాల్లో మహిళలు, కుల సంఘాల నాయకులు పూలమాలలు, హారతులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సిపిఎం పాలేరు ఇంచార్జ్ బండి రమేష్, మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్, నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి, తోట పెద్ద వెంకటరెడ్డి, పి.మోహన్‌రావు, నందిగామ కృష్ణ, తాటి వెంకటేశ్వర్లు, సిలివేరు బాబు, అర్వపల్లి శ్రీను, తోట నరేష్ రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

తమ్మినేని వీరభద్రాన్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలి

నవతెలంగాణ-రఘునాథపాలెం

మండల పరిధిలోని ముత్యాలగూడెం గ్రామంలో పాలేరు నియోజకవర్గం సీపీఐ(ఎం) అభ్యర్థి తమ్మినేని వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. వ్యవసాయ కూలీలను, ముఠాలను కలుస్తూ సిపిఎం అభ్యర్థి తమ్మినేని వీరభద్రంను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు, వ్యకాస మండల కమిటీ సభ్యురాలు కుమ్మరి నాగమణి, వీరమ్మ జంగం లక్ష్మి, మాజీ సర్పంచ్ పుష్ప, పార్టీ మండల కమిటీ సభ్యులు, చెరుకురు మురళి, అనంతనేని వీరయ్య, చెరుకూరు వెంకట నరసయ్య, ఉండేటి చిరంజీవి, పద్మ శ్రీలత, గ్రామ ప్రజలు కూలీలు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రంను గెలిపించండి

నవతెలంగాణ-వైరాటౌన్

వైరా మండలం వల్లాపురం గ్రామంలో సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటి ప్రచారం చేశారు. సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం గుర్తు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, మండల కార్యదర్శివర్గ సభ్యులు బాజోజు రమణ, సభ్యులు గొర్రెముచ్చు జయపాల్, గొర్రెముచ్చు నాగరాజు, గొర్రెముచ్చు జీవరత్నం, గుత్తా రాఘవులు, కొమ్మినేని రమేష్, ఎర్రగాని విరయ్య, గొర్రెముచ్చు కనకయ్య, ఎర్రగాని రంగయ్య, గుమ్మా వెంకటేశ్వర్లు, కాస్మల్లి కోటయ్య, మద్ది అలిబేను, గొర్రెముచ్చు పున్నయ్య, కొట్టే ప్రాన్సిస్, ముత్తమాల చింటూ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురంలో ఇంటింటి ప్రచారం

వైరాటౌన్ : వైరా మండలం ఖానాపురం గ్రామంలో సిపిఐ(ఎం) పార్టీ వైరా అసెంబ్లీ అభ్యర్థి భూక్య వీరభద్రం విజయాన్ని కాంక్షిస్తూ విస్తృతంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయాలని, సిపిఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, మాజీ మండల కార్యదర్శి గాలి వెంకటాద్రి, మండల నాయకులు తూము సుధాకర్, బాజోజు రమణ, షేక్ మజీద్, గ్రామ కార్యదర్శి శీలం విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ నాయకులు శ్రీకాంత్, తోట రాజ్యాలు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల తరపున పోరాడే సిపిఐ(ఎం)కు ఓట్లేయండి

- బోడేపూడి వారసుడు భూక్యా వీరభద్రంను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు



నవతెలంగాణ-వైరాటౌన్

ఎల్లప్పుడూ రైతులు, పేదలు, వ్యాపారులకు అండగా ఉంటున్న సిపిఐ(ఎం)కు ఓటు వేయాలని, నిరంతరం ప్రజల మధ్య ఉంటూ పేదల కోసం పోరాడుతున్న బోడేపుడి వారసుడు భూక్యా వీరభద్రంను గెలిపించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొంతు రాంబాబు కోరారు. సోమవారం వైరా మున్సిపాలిటీ పరిధిలోని దిద్దుపుడి, పల్లిపాడు, ఇందిరానగర్, పాతతండ, ఎండిఓ ఆఫీసు రోడ్, రెచర్ల బజార్, సుందరయ్య నగర్ ప్రాంతాలలో వైరా అసెంబ్లీ సిపిఐ(ఎం) అభ్యర్థి భూక్యా వీరభద్రం విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన పలు సభలలో బొంతు రాంబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యల గురించి మాట్లాడే వారికి, ప్రభుత్వాలను నిలదీసే వారికి, అభివృద్ధి కోసం ప్రభుత్వాలను ప్రశ్నించే వారికి ఓటు వేయాలని కోరారు. సిపిఐ(ఎం) ఎమ్మెల్యేలుగా పనిచేసిన రజబలీ, బోడేపుడి, తమ్మినేని, కట్టా నీతి, నిజాయితీతో ఆదర్శవంతమైన పరిపాలన అందించారని, రైతులు, కూలీలు వ్యాపారులు, పేద ప్రజల కోసం ప్రభుత్వాలతో పోరాడి సమస్యలను పరిష్కరించే వారని గుర్తు చేశారు. వైరా నియోజకవర్గంలో మూడుసార్లు గెలిచిన ఎమ్మెల్యేలు గెలిపించిన ప్రజలను మోసం చేసి ఒకే కారు ఎక్కి తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పుడు గెలిచే వాళ్ళు ఎవరైనా సరే మళ్ళీ కారు ఎక్కే ప్రమాదం ఉందని తెలిపారు. భూక్యా వీరభద్రానికి పోరాట చరిత్ర ఉందని, పోడు పోరాటంలో ఆరు నెలలు జైలు శిక్ష అనుభవించినా పోరాటం ఆపలేని, వామపక్ష అభిమానులు, లౌకిక, ప్రజాస్వామ్య వాదులు, వ్యాపారులు, ప్రజలు ఆలోచించాలని, నీతివంతమైన పరిపాలన అందించటానికి, పాలకవర్గం చేసే తప్పులను ప్రశ్నించడానికి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలన్నారు. జిల్లా అభివృద్ధి కోసం పోరాడి సాగునీటి ప్రాజెక్టులు సాధించిన కమ్యూనిస్టులకు ఓట్లు వేసి గెలిపిస్తే ప్రభుత్వంతో మాట్లాడి కుదరక పోతే పోట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని, స్థిరమైన అభివృద్ధి సాధిస్తామని అన్నారు. పార్టీలు ఫిరాయించిన వాళ్ళకు ఓటేద్దామా? గెలిచిన, ఓడిన సిపిఐ(ఎం) పార్టీలోనే ఉన్న అభ్యర్థికి ఓటేద్దామా అని చైతన్యవంతమైన వైరా ప్రజలు ఆలోచించాలని కోరారు. ప్రజా సమస్యల గురించి ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం, దమ్ము సిపిఐ(ఎం)కి మాత్రమే ఉందని తెలిపారు. భూక్యా వీరభద్రం పార్టీ ఫిరాయించడని, ఎమ్మెల్యే గిరిని అమ్ముకోడని, ప్రలోభాలకు లొంగడని, పైరవీలు చేయడని హామీ ఇచ్చారు. చైతన్యవంతమైన వైరా ప్రజలు, వ్యాపారస్తులు ఆలోచించాలని, సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పైన ఓట్లు వేయాలని, భూక్యా వీరభద్రం ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. అభ్యర్థి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ ప్రజా ఉద్యమాల్లో పనిచేస్తున్న తనను గెలిపిస్తే ప్రజల సమస్యల పరిష్కారానికి అసెంబ్లీలో పేద ప్రజా గొంతుక అవుతానని, బోడేపుడి వారసుడిగా నిజాయితీగా పని చేస్తానని, ఆదర్శవంతమైన పరిపాలన అందిస్తానని, అన్నివర్గాల ప్రజల సమస్యల పరిష్కారానికి కోసం కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, జిల్లా కమిటీ సభ్యులు పారుపల్లి ఝాన్సీ, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్, చింతనిప్పు చలపతిరావు, బోడపట్ల రవీందర్, బొంతు సమత, గుడిమెట్ల రజిత, భూక్యా విజయ, బాజోజు రమణ, రాచబంటి బత్తిరన్న, కొంగర సుధాకర్, పైడిపల్లి సాంబశివరావు, సంక్రాంతి నరసయ్య, గుడిమెట్ల మోహనరావు, గుమ్మా నరసింహారావు, మాడపాటి మల్లికార్జున్, పారుపల్లి శ్రీనాథ్ బాబు, కొత్త సీతారామయ్య, దామా వెంకటేశ్వర్లు, ఏరువ నరసింహారావు, అబ్బూరి సైదులు, షేక్ జాని, తాటి ఏసు, కొత్త నాగేశ్వరరావు, సంక్రాంతి చంద్రశేఖర్, కురుగుంట్ల శ్రీనివాసరావు, ఓర్సు సీతారాములు, ఎనమద్ది రామకష్ణ, వడ్లమూడి మధు, రుద్రాక్షుల నరసింహచారి, బైరవ వెంకటేశ్వర్లు, దేవబత్తిని లక్ష్మీతులసి తదితరులు పాల్గొన్నారు.

సండ్రను అత్యధిక మెజారిటీతో గెలిపించాలి

నవతెలంగాణ-కల్లూరు

బీసీల ఆత్మ గౌరవాన్ని పెంచి చాకలి ఐలమ్మ సర్దార్ పాపన్న గౌడ్ పెట్టించి రాజకీయాల్లో స్థానం కల్పించిన కెసిఆర్‌కి బిసి ఐక్యవేదిక అండగా నిలబడి అధిక మెజార్టీతో గెలిపించాలని బిసి ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మేకల సుగుణారావు, తెలంగాణ బిసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పిండిప్రోలు రామ్మూర్తిలు పిలుపునిచ్చారు. సోమవారం బీసీల ఆర్థిక అభివృద్ధికి కేసిఆర్ ఎంతో కృషి చేశారని తోడ్పడ్డారు అన్నారు. బీసీలు సహా అన్ని కులాల, వర్గాల వారి ఆర్థికాభివృద్ధికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారనీ అన్నారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి సండ్ర వెంకట వీరయ్యని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బిఅర్‌ఎస్ మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, ఏఎంసి డైరెక్టర్ కట్టా అర్లప్ప, బీసీ సంఘ నాయకులు సంపసాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బాండ్ పేపర్ రాసిచ్చిన భట్టి

నవతెలంగాణ - బోనకల్

తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోపు 6 గ్యారంటీలు అమలు చేస్తామని కాంగ్రెస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బోనకల్ మండలం చొప్పకట్లపాలెం ఆంజనేయస్వామి దేవాలయంలో దేవుడి ఎదుట ప్రమాణం చేసి అఫీడవిట్‌పై సీఎల్పీ నేత భట్టి విక్రమార్క సోమవారం సంతకం చేశారు. తాను సంతకం చేసిన అఫిడవిట్‌ను విలేకరులకు అందజేశారు.

కమల్‌రాజ్ విజయాన్ని కాంక్షిస్తూ మోకాళ్ళపై నడక

నవతెలంగాణ - బోనకల్

టిఆర్‌ఎస్ మధిర నియోజకవర్గ అభ్యర్థి లింగాల కమల్ రాజు విజయాన్ని కాంక్షిస్తూ విఆర్‌ఎస్ గార్లపాడు గ్రామ మాజీ అధ్యక్షుడు గుర్రం వెంకటేశ్వర్లు సోమవారం మోకాళ్ళ యాత్ర చేశాడు. గార్లపాడు ఎస్సీ కాలనీలో ఉన్న సినిమా హీరో సోనుసోదు విగ్రహం వద్ద నుంచి మేరీమాత విగ్రహం వరకు మోకాళ్ళ యాత్ర చేశాడు. అక్కడి నుంచి గ్రామంలో ఉన్న బొడ్రాయి వరకు మోకాళ్ళతో నడిచి కొబ్బరికాయ కొట్టి జై తెలంగాణ అని నినాదాలు ఇచ్చారు.ఆ తరువాత గ్రామంలో ఉన్న శ్రీకష్ణుని దేవాలయం, ముత్యాలమ్మ దేవాలయం, మసీద్, నాగదేవత గుడి వరకు మోకాళ్ళతో నడిచి తన అభిమానాన్ని చాటుకున్నాడు.



అభ్యాసన విద్యార్థులకు కట పోటీలో మొదటి బహుమతి

నవతెలంగాణ- ఖమ్మం

నగరంలోని అభ్యాసన పాఠశాల విద్యార్థులు కట పోటీలో బహుమతులు సాధించారని. డైరెక్టర్స్ నాగేంద్ర కుమార్, గొల్లపూడి రాంప్రసాద్, ఎం.చైతన్యకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నగరంలోని షాదీఖానా ఫంక్షన్ హాల్ ఆదివారం స్టార్ డ్రాగన్ కరాటే క్లబ్ వారు నేషనల్ కరాటే చాంపియన్ షిప్-2023ను నిర్వహించారని, ఈ పోటీలలో తమ పాఠశాల విదార్థులు ప్రతిభా పాటవాలతో జరిగిన పోటీలలో జూనియర్ కేటగిరి కరాటే చాంపియన్ షిప్‌లో విజయం సాధించారని తెలిపారు. వరుసగా 5వ తరగతి విద్యార్థిని షఫీషరస్ కటలో మొదటి బహుమతి , స్పారింగ్‌లో బహుమతి సాధించగా 7వ తరగతి విధ్యార్థిని సాత్విక కటలో రెండవ బహుమతిని సొంతం చేసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ టి.కవిత, ఏజీఎం వేముల విజయ్, కరాటే మాస్టర్ జి.దేవేందర్, పీఈటీ కె.శ్రీనివాసరాజు తదితరులు పాల్గొన్నారు.

అణగారిన వర్గాల ఆత్మపతాకం పాలడుగు భాస్కర్

తెలంగాణ డాక్టరేట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి.జీవన్



నవతెలంగాణ-ముదిగొండ

సమాజంలో అట్టడుగు, అణగారిన వర్గాల సమస్యలపై స్పందించి పరిష్కారానికి ఉద్యమించే అణగారిన వర్గాల ఆత్మ పతాకం పాలడుగు భాస్కర్ అని తెలంగాణ డాక్టరేట్స్ అసోసియన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పి.జీవన్ అన్నారు. మధిర నియోజకవర్గ సిపిఐ(ఎం) ఎమ్మెల్యే అభ్యర్థి పాలడుగు భాస్కర్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపును కాంక్షిస్తూ మండలంలో వల్లభి, మల్లారం, న్యూలక్ష్మీపురం, పండ్రేగుపల్లి గ్రామాల్లో సోమవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన సభల్లో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో ఉన్న 12 యూనివర్సిటీలు సమస్యలకు నిలయంగా మారాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగం తాండవిస్తుందని, విద్యార్థులకు విద్యాబోధన, సరైన సౌకర్యాలు కరువయన్నారు. మధిర నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పాలడుగు భాస్కర్‌ను గెలిపిస్తే అసెంబ్లీలో పేదల పక్షాన మాట్లాడుతారని ఆయన పేర్కొన్నారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి నందిపాటి మనోహర్ మాట్లాడుతూ బూర్జవపార్టీ అభ్యర్థులను ఓడించి సుత్తికొడవలి నక్షత్రంపై అత్యధిక ఓట్లు వేసి పాలడుగు భాస్కర్‌ను గెలిపించాలన్నారు. డబ్బు అవకాశవాద రాజకీయాలను పారద్రోలి, ప్రజలను నమ్ముకున్న సిపిఐ(ఎం)ను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ జేఏసీ నాయకులు యాదిరెడ్డి ఉపేంద్రనాయక్, సిపిఐ(ఎం) జోన్ కన్వీనర్ టిఎస్ కళ్యాణ్. పాలడుగు భాస్కర్ సతీమణి సునీత, కుమారుడు రాహుల్, కుమార్తె సంఘవి, సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు ఏసు వెంకటనారాయణ, కందిమల్ల తిరుపతి, వత్సవాయి సైదులు, బాణాపురం, పెద్దమండవ గ్రామశాఖ కార్యదర్శులు చింతకాయల రామారావు, మాదారావు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని గెలిపించండి

• సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మంలో ధనస్వామ్యాన్ని ఓడించండి ప్రజాస్వామ్యాన్ని గెలిపించండని సీపీఐ(ఎం) అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు పిలుపునిచ్చారు. సోమవారం ఖమ్మంలోని టూ టౌన్‌లో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఖమ్మం నియోజకవర్గ వ్యాప్తంగా వివిధ డివిజన్లలో సీపీఎం అభ్యర్థి యర్రా శ్రీకాంత్ ప్రజలకు అభివాదం చేస్తూ ఇంటింటికీ ప్రచార కార్యక్రమం నిర్వహిస్తు ప్రచారంలో దూసుకుపోతున్నాడు. సీపీఎం కార్యకర్తలు పూలమాలలతో పూలువేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ బీఆర్ఎస్, కాంగ్రెస్ అభ్యర్థులు ఓటమి భయంతో ప్రజలకు ఓటుకి నోటు ఇచ్చి అక్రమ మార్గంలో గెలవాలని చూస్తున్నారని ఆరోపించారు. ఖమ్మంలో సీపీఎం అధ్వర్యంలో నిరంతరం ప్రజలను అంటిపెట్టుకొని పోరాడింది సీపీఎం అని, టూ టౌన్‌లో మామిళ్లగూడెం అండర్ రైల్వే బ్రిడ్జి, కొత్త బస్టాండ్ అవినీతి, రోడ్లు, డ్రైనేజీ అనేక రకాల సమస్యలపై నిరంతరం పోరాడింది సీపీఎం అన్నారు. ఖమ్మంలో రెండు కార్పొరేట్ శక్తులు ఎన్నికలలో డబ్బుతో గెలవాలని చూస్తున్నారన్నారు. వారు ఎప్పుడైనా ప్రజా సమస్యలపై పోరాడినారా అని ప్రశ్నించారు. ఖమ్మంలో ప్రశ్నించే గొంతుక సీపీఎంకే ఓటేయండి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా నాయకులు యర్రా శ్రీనివాసరావు, మీరా, వన్ టౌన్ కార్యదర్శి జబ్బార్, హవేలీ కార్యదర్శి డి.తిరుపతిరావు, రఘునాధపాలెం మండల కార్యదర్శి ఎస్.నవీన్‌రెడ్డి, త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీను, టూ టౌన్ కార్యదర్శి బోడపట్ల సుదర్శన్, అర్బన్ కార్యదర్శి ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

త్యాగాలు చేసిన కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపండి

సీఐటీయు ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబు

నవతెలంగాణ - ఎర్రుపాలెం



కమ్యూనిస్టులు పోరాడిన పోరాట ఫలితాల వలనే ప్రజలకు కార్మిక కర్షకులకు ప్రభుత్వాలు పలు సంక్షేమ పథకాలను అమలు పరుస్తు న్నాయని, త్యాగాలు చేసిన కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపాలని సిఐటియు ఆల్ ఇండియా కోశాధికారి సాయిబాబు విమర్శించారు. మీనవోలు, తక్కెళ్ళపాడు, ములుగుమాడు, సకినవీడు, ఇనగాలి, రామన్నపాలెం తదితర గ్రామాలలో సిపిఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ గ్రామాలలో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాలలో జరిగిన సభలలో సాయిబాబు మాట్లాడుతూ అర్థబలం అంగబలం మందీ మార్బలం డబ్బున్న పార్టీలు ఒక వైపు, దేశం కోసం ప్రజల తరపున నికరంగా పోరాడే ఎర్ర జెండా ఒక వైపున ఉన్నాయని, ఈ పరిస్థితులను ప్రజలు అర్థం చేసుకోవాలని అన్నారు. ఈ ప్రస్తుత తరుణంలో ప్రజలు సిపిఎంను ఆదరించాలని కోరారు. అభ్యర్థి పాలడుగు భాస్కర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారంటీలు అమలు పరుస్తామని చెబుతున్న వారంటీ లేని కాంగ్రెస్ అభ్యర్థిని ఓడించాలన్నారు. శాసన సభ్యుడిగా గ్రామాల అభివృద్ధి ప్రజా సమస్యలు పట్టించుకోకుండా ఢిల్లీ, హైదరాబాదు చుట్టూ చక్కర్లు కొట్టే భట్టిని ఓడించాలన్నారు. ఒక సామాన్య వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థి స్థాయికి తీసుకొని వచ్చిన కమ్యూనిస్టు పార్టీకి వెన్నుపోటు పొడిచిన కమల్ రాజును ఓడించాలని, జెడ్పీ చైర్మన్‌గా గ్రామాల చుట్టూ తిరగటం తప్ప అభివృద్ధి పరిచింది, ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, మండల కార్యదర్శి దివ్వెల వీరయ్య, జార్జి టెన్షన్, మండల కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, అభిమానులు, సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

ఎంవీపాలెం మండలం ఏర్పాటు చేస్తా

•బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

నవతెలంగాణ-ఖమ్మంరూరల్



ఎం.వెంకటాయపాలెం గ్రామాన్ని నూతన మండల కేంద్రంగా ఏర్పాటు చేసే బాధ్యత తనదేనని పాలేరు బీఆర్ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలో వెంకటగిరి పంచాయతీ కోటనారాయణపురం, ఇందిరమ్మకాలనీ, ఎంవీపాలెం, కాచిరాజు గూడెం, కస్నాతండా గ్రామాల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కందాళ ఉపేందర్‌రెడ్డి మాట్లాడారు. ఎన్నికలు పూర్తయిన తరువాత ఎంవీపాలెంను మోడల్ మండలంగా తీర్చిదిద్దే బాధ్యత తీసుకుంటానని వివరించారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పాలేరు బిడ్డను తనను ఆశీర్వదించాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించారు. బయటి నుంచి వచ్చిన వ్యక్తులు తమ స్వార్థం కోసం ఎన్నో మాయమాటలు చెబుతుంటారు వాటిని నమ్మి ప్రజలు మోసపోవద్దన్నారు. ఒకసారి తీసుకున్న నిర్ణయానికి ఐదేళ్లపాటు కట్టుబడి ఉండాలన్నారు. ఐదేళ్లుగా పాలేరు ప్రజలంతా నా కుటుంబ సభ్యులు అనుకొని వారి కష్ట సుఖాల్లో పాలుపంచుకున్నట్లు వివరించారు. మరో ఐదేళ్ల ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు చేసి తనను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జడ్పీటీసీ యండపల్లి వరప్రసాద్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బెల్లం వేణు, నాయకులు జీవన్‌కుమార్, మట్టా వెంకటేశ్వరరావు, సతీశ్ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పలు కుటుంబాలు

బీఆర్ఎస్‌లో చేరిక

కూసుమంచి : మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో సోమవారం మండలంలోని నర్సింహులగూడెం గ్రామానికి చెందిన 20 మంది యువకులు కందాళ ఉపేందర్‌రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నేను చేసిన అభివృద్ధిని చూసి ఓటేయండి

రోడ్ షోలో బీఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక పలు 15, 43, 46, 48వ డివిజన్‌లలో ఖమ్మం నియోజవర్గ అసెంబ్లీ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ బిఆర్ఎస్ శ్రేణుల నడుమ భారీ రోడ్ షో చేపట్టారు. తొలుత బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ ప్రచారం వాహనంపై నుండి ప్రజలను పలకరిస్తూ కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ప్రజలందరినీ కోరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..గతంలో లకారం చెరువు, గోళ్లపాడు ఛానెల్ ఆధునీకరణను గాలికి వదిలేసిన తుమ్మలని గెలిపిస్తారా.... లేక తనను గెలిపిస్తారా ప్రజలే ఆలోచన చేయాలని అన్నారు. ఈ ఎన్నికలు ఖమ్మం భవిష్యత్‌కి సంబంధిచిన ఎన్నికలన్నారు. వరదల సమయంలో అంతా కష్టపడి ఒక్క ప్రాణం పోకుండా చూశామన్నారు. ముంపునకు గురైన ప్రజలకు నిత్యావసర సరుకులు కూడా పంపిణీ చేశాను అన్నారు.ప్రతి కుటుంబానికి ఆర్థిక సాయం కింద రూ.8వేలు అందించామన్నారు. నా మీద పోటీ చేసే అభ్యర్థి ప్రజలకు కష్టమొస్తే పలకరించిన పాపాన పోలేదన్నారు. మున్నేరు బ్రిడ్జి పై తీగల వంతెనకు నిధులు కూడా తీసుకువచ్చాను అని అన్నారు. ఖమ్మంలో ఉన్న వ్యవసాయ మార్కెట్‌ను ఆయన పాలేరుకు తరలించేందుకు ప్రయత్నం చేశారని, తాను అడ్డుపడి మార్కెట్ తరలకుండా చేశాను అన్నారు. ఆయన మళ్లీ గెలిస్తే మార్కెట్‌ను తరలిస్తారన్నారు.

ఖమ్మం: 12వ డివిజన్ రాఘవయ్యనగర్, ఆదిత్య డ్రీమ్స్‌లో బిఆర్ఎస్ బిసి సెల్ నాయకుడు సుంకర నర్సింహారావు అధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మీ, నాగేశ్వరరావు, చేరికుమల్లి వేంకటేశ్వరరావు, తాళ్లూరి జీవన్‌కుమార్, గోడవర్తి శ్రీనివాస్, ఇందిర, బుద్దా సతీష్, భూమా సూర్యనారాయణ, బెండడి కష్ణ, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

సండ్ర గెలుపు తథ్యం...ఇక మెజార్టీని లెక్కించడమే

• విజ్ఞులైన సత్తుపల్లి ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టనున్నారు
• అభివృద్ధిలో సండ్ర వెన్నుముకగా నేనుంటా
• రాజ్యసభ సభ్యులు డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి
• పిచ్చోడిలా 50యేండ్లు కాంగ్రెస్‌లో ఉన్నా : మాజీమంత్రి సంభాని
• సత్తుపల్లి జిల్లా కేసీఆర్‌తోనే, ఇంక ఎవరి వల్ల కాదు
• కాంగ్రెస్‌కు మద్దతివ్వమని చంద్రబాబు చెప్పలేదు
• సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య
• గులాబీ సంద్రంగా మారిన సత్తుపల్లి

నవతెలంగాణ-సత్తుపల్లి



సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య గెలుపు తథ్యమని, గత 40యేండ్ల కాలంలో గులాబీ జనసంద్రంగా మారిన సత్తుపల్లిని ఈరోజు చూస్తుంటే అర్థమవుతుందని రాజ్యసభ సభ్యులు, హెటిరో అధినేత డాక్టర్ బండి పార్థసారథిరెడ్డి అన్నారు. సండ్ర విజయాన్ని కోరుతూ సోమవారం సాయంత్రం జరిగిన గులాబీ శ్రేణులు నిర్వహించిన ర్యాలీలో మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్, సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్రతో కలిసి డాక్టర్ బండి పాల్గొన్నారు. ర్యాలీ అనంతరం స్థానిక బస్టాండ్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. సత్తుపల్లి ప్రజలు విజ్ఞులని, అభివృద్ధికి పట్ట కట్టబోతున్నారన్నారు. గత 15 యేండ్లుగా మీలో ఒకడిగా, సత్తుపల్లి ప్రాంత అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న సండ్రను గెలిపించుకోవడం సత్తుపల్లి ప్రజల గురుతర బాధ్యతగా భావించాలన్నారు. తెలంగాణలో ఉన్న 119 నియోజకవర్గాల్లో సత్తుపల్లి ఎమ్మెల్యేది 9వ స్థానమన్నారు. ఆ గుర్తింపు ఆయన పనితనం, ప్రజలకు అందుబాటులో ఉండటం వల్ల వచ్చిందన్నారు. సత్తుపల్లిని రాష్ట్రంలోనే అగ్రగామిగా తీసుకెళ్లారన్నారు. ఈ అభివృద్ధి ఇంతటితో ఆగిపోకుండా ఉండాలంటే సండ్ర వెంకటవీరయ్య గెలుపు ఈ ప్రాంతానికి అవసరమన్నారు. ఇక సండ్ర వెన్నుముకగా పార్థసారథిరెడ్డి ఉంటాడనే విషయాన్ని ప్రజలు గమనంలోకి తీసుకోవాలన్నారు.

పిచ్చోడిలా 50యేండ్లు కాంగ్రెస్‌లో పనిచేశా

: మాజీమంత్రి సంభాని చంద్రశేఖర్

50యేండ్లు కాంగ్రెస్ పార్టీకి పిచ్చోడిలా సేవలందించానని, టిక్కెట్టు ఆశించిన నాకు కనీసం మర్యాదపూర్వకంగా కూడా చెప్పలేదన్నారు. దీంతో అగౌరవంగా భావించి ఆ పార్టీని వీడి ఒక మంచి వ్యక్తి అయిన సండ్ర సపోర్టుగా ఉన్నందుకు ఆనందంగా ఉందని సంభాని అన్నారు. సండ్ర ఈ ప్రాంతాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లారన్నారు. సండ్రది మంచి వ్యక్తిత్వమన్నారు. ఎందుకంటే మా ఇద్దరిది ఒకే ప్రాంతమన్నారు. నాలుగోసారి సండ్రను గెలిపించుకోవడం ద్వారా సత్తుపల్లి ప్రాంతం రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుకు వెళ్తుందనడంలో సందేహం ఎంతమాత్రం లేదన్నారు.

సత్తుపల్లిని జిల్లా సాధన కేసీఆర్‌తోనే... ఇంక ఎవరి వల్ల కాదు

: సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య

సత్తుపల్లిని జిల్లాగా చేయడం కేసీఆర్ వల్లే అవుతుందని, ఇంక ఎవరి వల్ల కాదని సత్తుపల్లి బీఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య స్పష్టం చేశారు. గత 15 యేండ్లుగా ప్రజల మధ్యనే ఉంటూ మీలో ఒకడిగా అనేక సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు అందించానన్నారు. నేను చేసిన అభివృద్ధి మీ కండ్ల ముందు ఉందన్నారు. ఏ మారుమూల గ్రామానికి వెళ్లినా కనపడుతుందన్నారు. వేరే వాళ్లకి అవకాశం ఇస్తే వాళ్లకు అభివృద్ధి ఎలా చేయాలో చేతకాదని, ఎక్కడికి వెళ్లాలో తెలియదన్నారు. తెలుగుదేశం పార్టీని కాపాడుకొనేందుకు చివరి వరకు యోధుడిలా పోరాడానన్నారు. టీడీపీ,, బీఆర్ఎస్‌లో మంత్రి పదవులు అనుభవించి పార్టీని వీడారన్నారు. చంద్రబాబునాయుడు కాంగ్రెస్‌కు పార్టీకి మద్దతిమ్మని ఎక్కడా చెప్పలేదన్నారు. ప్రస్తుతం టీడీపీ శ్రేణులంతా నావైపే ఉన్నారని సండ్ర అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ కొత్తూరు ఉమామహేశ్వరరావు, ఆత్మ చైర్మెన్ వనమా శ్రీనివాసుదేవరావు, మున్సిపల్ చైర్మెన్ కూసంపూడి మహేశ్, నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





నోట్లతో ఓట్లు కొనే వాళ్ళను ఓడించండి

- గిరిజన, గిరిజనేతరుల మేలు కోరే సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ గెలిపించండి
- రాష్ట్ర నాయకులు సుదర్శన్ రావు

నవతెలంగాణ-అశ్వారావుపేట

ప్రతీ ఐదేండ్లకు జరిగే ఎన్నికల్లో పార్టీలు మార్చే రాజకీయ వ్యభిచారులను, ధనంతో ఓట్లు కొనుగోలు చేసి దానికి రెండింతలు ప్రజా ధనాన్ని దోచుకునే బూర్జువాల ఏజెంట్లుగా పోటీ చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులను ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అశ్వారావుపేట ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజా సంఘాలు బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టల విజయాన్ని కాంక్షిస్తూ మండల కార్యదర్శి బి.చిరంజీవి అధ్యక్షతన సోమవారం నియోజక వర్గం కేంద్రం అశ్వారావుపేటలో నిర్వహించిన ఎన్నికల ప్రచారం సభలో ఆయన మాట్లాడారు. నిరంతరం సీపీఐ(ఎం) చేసిన పోరాట ఫలితంగానే ఈ నియోజక వర్గంలో పోడు పట్టాలు వచ్చాయని తెలిపారు. ఈ పోరాటంలో అర్జున్ కీలక భూమిక పోషించారని అన్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, మధ్యాహ్న భోజన కార్మికులు సమస్యలు పై అలుపెరుగని పోరు చేసింది సైతం అర్జున్ మాత్రమే అన్నారు. కరోనా సమయంలో



లక్షల విరాళాలు సేకరించి గిరిజన, గిరిజనేతర పేదలకు నిత్యావసర సామాగ్రి అందించిన ఘనత సైతం సీపీఐ(ఎం) దే నని తెలిపారు.

అనంతరం సీపీఐ(ఎం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చట్టసభల్లో కమ్యూనిస్టులు లేకపోతే నష్టపోయేది ప్రజలే నని అన్నారు. ప్రజావ్యతిరేక చట్టాలను చేస్తూ నరేంద్ర మోడీ నిరంకుశ పాలన చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాద్రి, ఏలూరు జిల్లా కార్యదర్శులు అన్నవరపు కనకయ్య, రవి, అభ్యర్థి పిట్టల అర్జున్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి నాయుడు, బి.వీరభద్రం, మండల కమిటీ సభ్యులు సొడెం ప్రసాద్, తగరం నిర్మల, మడిపల్లి వెంకటేశ్వ రరావు, జోగారావు, నాగేశ్వరరావు, జగన్నాథం, సత్యనారాయణ, సూరిబాబు, అర్జున్‌లు పాల్గొన్నారు.

అర్జున్ విజయాన్ని కాంక్షిస్తూ భారీ ర్యాలీ

ప్రజా సంఘాలు బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి అర్జున్ రావు పిట్టల విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో 150 ద్విచక్ర వాహనాలతో, 150 కి.మీ పొడవునా భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రారంభించారు. వినాయకపురంలో ప్రారంభం అయిన ర్యాలీ కొత్త మామిళ్ళ వారిగూడెం, తిరుమలకుంట, ఆసుపాక, నందిపాడు, వడ్డెరంగాపురం, గుమ్మడవల్లి, బచ్చువారిగూడెం, నారాయణపురం, దబ్బతోగు, మల్లాయిగూడెం, పండువారిగూడెం, రామన్నగూడెం, వాగొడ్డుగూడెం, వేదాంతపురం, నల్లబాడు, ఊట్లపల్లి, అశ్వారావుపేట పట్టణంలో కలియ తిరిగింది.

ఈ ర్యాలీలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు స్వయంగా ద్విచక్రవాహనం నడిపారు. ఈ కార్యక్రమంలో అభ్యర్థి అర్జున్‌తో పాటు జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొక్కెరపాటి పుల్లయ్య, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు బి.చిరంజీవి ఓపెన్ టాప్ వాహనంలో పాల్గొన్నారు.

ఆశీర్వదించండి...అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాయం

నవతెలంగాణ-బూర్గంపాడు



ఈ నెల 30వ తేదీన జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు ఓటు వేసి గెలిపించి ఆశీర్వదించాలని, అభివృద్ధి చేసి అందరికీ అండగా ఉంటానని పినపాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పాయం వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం మండలంలోని మోతే, ఇరవెండి, సారపాక, రెడ్డిపాలెం, బూర్గంపాడు, సంజీవరెడ్డి పాలెం, మోరంపల్లి బంజర, సోంపల్లి, అంజనాపురం, లక్ష్మీపురం ఉప్పుసాక, పినపాక పట్టినగర్ తదితర గ్రామాల్లో విస్తృతంగా ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ, టీడీపీ, సీపీఐ, జన సమితి, వైయస్సార్ టీపీలు ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం చేశారు. అదేవిధంగా సారపాకలోని ఐటీసీ పీఎస్పీడీ కర్మాగారం వద్ద కార్మికులను ఓట్లు వేయమని అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన సభల్లో పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు అభివృద్ధి చేశాన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలతో ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ విస్తృత ప్రచారంలో ప్రజలు అడుగడుగునా పాయంకు నీరాజనాలు పలికారు. డప్పు, వాయిద్యాలతో నృత్యాలు చేస్తూ, నుదుటి పై కుంకుమ పెడుతూ..హారతి పలుకుతూ ప్రజలు, మహిళలు స్వాగతం పలికారు.

ప్రచారంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన హర్ష వర్ధన్ రెడ్డి



మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాయం విస్తృత పర్యటనలో సోమవారం ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి తనయుడు పొంగులేటి హర్షవర్ధన్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. సారపాక రెడ్డిపాలెం, బూర్గంపాడు గ్రామాలలో జరిగిన ప్రచారంలో ఆయన పాల్గొని పార్టీ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, బట్టా విజయ్ గాంధీ, డాక్టర్ చందా సంతోష్ కుమార్, జడ్పీ మాజీ వైస్ చైర్మెన్ బి.అయోధ్యచారి, టీడీపీ సీనియర్ నాయకులు పోటు రంగారావు, తాళ్ళూరి జగదీష్, వెంకటేశ్వర్లు, బూర్గంపాడుకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ చెన్నం సత్యనారాయణ, మాజీ జెడ్పీటీసీ చెన్నం సూర్య ప్రసాద్, సొసైటీ మాజీ చైర్మెన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అబద్దాలు చెప్పడమే బీజేపీ పని

- బీజేపీ బీఆర్ఎస్‌లను ఓడించండి
- కార్నర్ మీటింగ్‌లో బస్తర్ ఎంపీ సంధీప్
- కనకయ్యను గెలిపించండి : పొంగులేటి



నవతెలంగాణ-ఇల్లందు

సంత్సరాల కొద్ది అబద్దాలు చెప్పడమే బీజేపీ పనని, 15 ఏండ్లు ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాన్ని పాలించినా అభివృద్ధి చేయలేకపోయిందని ఆ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, బస్తర్ ఎంపీ సందీప్ అన్నారు. ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తు నిర్వహించిన రోడ్ షో, కార్నర్ మీటింగ్‌లో పాల్గొనాల్సిన టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి హెలికాప్టర్ ల్యాండింగ్ సమస్యవలన రోడ్‌షోలో పాల్గొనకుండా తిరిగి వెళ్ళిపోయారు. చివరికి కాంగ్రెస్ కార్నర్ మీటింగ్‌లో బస్తర్ ఎంపీ సంధీప్, కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిలు కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సందీప్ మాట్లాడారు. తాము ఐదేండ్లు పాలించి రైతులకు అన్ని వర్గాలవారికి మేలు చేశామన్నారు. మళ్ళీ ఎన్నికల్లో గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ, బీఆర్ఎస్‌ను ఓడించాలన్నారు.



కేసీఆర్ గెలుపు ఇక పగటి కలే

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి

కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అదొక దొంగల పార్టని అన్నారు. అబద్దాలతో రెండు పర్యాయాలు పరిపాలించారని విమర్శించారు. 9 సంవత్సరాల టీఆర్ఎస్ పాలనలో ప్రజలు అనేక కష్టాలను అనుభవించారని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ గెలుపు పగటికలే అన్నారు. 13 లక్షల ఎకరాలకు పోడు పట్టాలివ్వాల్సి ఉండగా 4లక్షల ఎకరాలకు ఇచ్చి చేయిదులుపుకున్నారని అన్నారు. శీతారామ ప్రాజెక్టు శంఖుస్థాపన చేశారని చుక్క నీరు లేదన్నారు. కేసీఆర్ కుంటుంబ పాలనను పారద్రోలి ఇందిరమ్మ రాజ్యాన్ని తేవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ గాలి వీస్తోందన్నారు. 68-70 అసెంబ్లీ సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామనన్నారు. కార్నర్ మీటింగ్‌లో మున్సిపల్ చైర్మెన్ డివి, రాష్ట్ర నేత గోపాల్ రెడ్డి, పట్టణ, మండల అధ్యక్షులు పులి సైదులు, డానియల్, కౌన్సిలర్ వార రవి తదితరులు పాల్గొన్నారు.



రేగా గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

- దళిత సమితి రాష్ట్ర అధ్యక్షులు సుధాకర్

నవతెలంగాణ-మణుగూరు

పినపాక నియోజకవర్గంలో బీఆర్ఎస్ అభ్యర్థి రేగా కాంతారావు గెలుపే లక్ష్యంగా బడుగు బలహీన వర్గాలు పనిచేయాలని తెలంగాణ దళిత సమితి రాష్ట్ర అధ్యక్షుడు పప్పుల సుధాకర్ నియోజకవర్గ ప్రజలను కోరారు. సోమవారం కొత్త కొండాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న రేగాను ఆయన కలిసి వారి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పినపాక నియోజకవర్గం అభివృద్ధి కోసం రేగా లాంటి డైనమిక్ అభ్యర్థిని గెలిపించుకోవాలన్నారు. గతంలో ఈ నియోజకవర్గ అభివృద్ధి కోసం ఆయన చేసిన కృషిని అభినందించారు. పినపాక నియోజకవర్గంలో బడుగు బలహీన వర్గాలకు, దళితులకు సరైన న్యాయం జరగాలంటే రేగా కాంతారావు లాంటి ఎమ్మెల్యే అవసరం ఎంతైనా ఉందన్నారు. గతంలో నియోజకవర్గ అభివృద్ధికి వేల కోట్ల నిధులు తీసుకొచ్చి నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ప్రథమ స్థానంలో నిలిపారన్నారు. నియోజకవర్గంలో రహదారుల సౌకర్యం, విద్యా వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇచ్చారన్నారు. నిరంతరం నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడే రేగా కాంతారావు లాంటి అభ్యర్థిని మరొకమారు గెలిపించుకోవడానికి అందరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ, తెలంగాణ దళిత సమితి నాయకులు బాబురావు, కుమార్, తదితరులు పాల్గొన్నారు.



ఏ పార్టీకీ అమ్ముడుపోను నిజాయితీగా పని చేస్తా

- ఎమ్మెల్యే పదవి పోరాట సాధనంగా వినియోగిస్తా..
- సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేయండి
- ఇంటింటికీ ప్రచారంలో సీపీఐ(ఎం) అభ్యర్థి కృష్ణ

నవతెలంగాణ-ఇల్లందు

ప్రజా ప్రతినిధిగా ఎమ్మెల్యే పదవి పోరాట సాధనంగా వినియోగిస్తానని పోరాటాల పట్టిమగల సీపీఐ(ఎం) ఇల్లందు అసెంబ్లీ నియోజకవర్గం అభ్యర్థి దుగ్గి కృష్ణ అన్నారు. ఇల్లందు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్నానని బ్యాలెట్లో ఒకటో నెంబర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. పట్టణంలోని అంబజార్, వినవ కాలనీ తదితర ప్రాంతాలలో సోమవారం ఇంటింటికి విస్తృత ప్రచారం నిర్వహించారు. జీవితకాలం ప్రజలకు శ్రమను ధారపోసి అమరవీరుల త్యాగాలను, స్ఫూర్తిని నింపుకొని ముందుకు సాగుతానని అన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థుల వలే కాకుండా వీరికి భిన్నంగా నీతి నిజాయితీగా పోరాట యోధుడిగా నిలబడతానని అన్నారు. ఇంటింటి ప్రచారంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ నబి, కూకట్ల శంకర్, వజ్జ సురేష్ ఆలెటి కిరణ్, లక్ష్మీ, తాండ్ర కాంత, వీరభద్రం, రాజు, గొబ్రీయ, వెంకన్న, కోటమ్మ, సుజాత, యాస్మిన్ తదితరులు పాల్గొన్నారు.

c m y k

మూడు రోజులు అత్యంత కీలకం

- నేడు సాయంత్రం 4 గంటలకు ప్రచారాలు నిలిపివేత
- తక్షణమే అమల్లోకి 144 సెక్షన్
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ



రానున్న మూడు రోజులు అత్యంత కీలకమని, అప్రమత్తతో పాటు ప్రతిష్ట పరిరక్షణ చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ప్రియాంక అలా తెలిపారు. సోమవారం ఐడీఓసీ మినీ సమావేశంలో సైలెంట్ పీరియడ్ మోడల్ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు ఓట్లు లెక్కింపు సిబ్బందికి శిక్షణ కార్యక్రమాల నిర్మాణ ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలుపై ఎన్నికల నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు ప్రచార కార్యక్రమాలు నిలిచిపోతున్నట్లు చెప్పారు. పోలింగ్ ముగింపు సమయానికి కొన్ని గంటల ముందుగా ఎన్నికల ప్రచార కార్యక్రమాలు నిలిపియాల్సి ఉన్నందున మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలు నిలిపియాలని ఆదేశించారు. మన జిల్లాలో 3వ తేదీన ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ జరగనున్న దృశ్య జిల్లాలో 28 తేదీ సాయంత్రం నాలుగు గంటలకు అన్ని రకాల ప్రచార కార్యక్రమాలు ముగుస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా 144 శిక్షణ అమల్లోకి వస్తుందని, రాజకీయ పార్టీలు అభ్యర్థులు సభలు సమావేశాలు ఇంటింటి ప్రచారం ఇలాంటివి చేయడం నిషేధమని తెలిపారు. 29, 30 తేదీల్లో దినపత్రికలు టీవీ ఛానల్‌లో అభ్యర్థుల ప్రచార కార్యక్రమాలకు సంబంధించిన ప్రకటనలకు ఎంసీఎంసీ కమిటీ నుండి అనుమతులు తీసుకోవాలని చెప్పారు. బల్క్ మెసేజ్లు సోషల్ మీడియాలో సైతం ఎలాంటి ప్రకటనలు ఇవ్వరాదని అనుమతి లేదని చెప్పారు. ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణకు నియమించిన టీములు మరింత అప్రమత్తంగా ఉండాలని, రానున్న మూడు రోజులు ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు చాలా ప్రధానమని ప్రతిష్ట పర్యవేక్షణ జరగాలని చెప్పారు. ప్రవర్తన నియమావళి అమలు జరిగే అక్రమాలపై పౌరులు సి విజిల్ యాప్ 1950 కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని చెప్పారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని చెప్పారు. ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన వ్యక్తులు ఎన్నికల కమిషన్ మాత్రమే మంగళవారం సాయంత్రం నాలుగు గంటల్లోగా జిల్లా నుండి వెళ్లిపోవాలని, ఎన్నికల సంఘం నియమాలు మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ ప్రియాంకల హెచ్చరించారు. ప్రతి నియోజకవర్గంలో మహిళలు, యువత, దివ్యాంగుల మోడల్ పోలింగ్ కేంద్రాల ఏర్పాటుతో పాటు అశ్వాపురంలో కొండారెడ్డిలకు అలాగే పారిశ్రామిక ప్రాంతంలో ఒక మోడల్ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేయాలని చెప్పారు. పోలింగ్ కేంద్రాలకు వీల్ చైర్లు 29వ తేదీ వరకు సరఫరా చేయాలని పర్యవేక్షణ బాధ్యులు ఎంపీడీవోలు, సీడీపీఓలు చూడాలని చెప్పారు. పోలింగ్ మెటీరియల్ సభలకు వినియోగించే వాహనాలకు సెక్టార్ అధికారుల వాహనాలకు జీపీఎస్ ఏర్పాటు చేయాలని, సంస్థకు పోలింగ్ కేంద్రాల్లో లోపాలు బయట సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో డిఆర్డిఓ మధుసూదన్ రాజు, డిఆర్ఓ రవీంద్రనాథ్, డిపిఆర్ఓ శ్రీనివాస్, డీఈవో వెంకటేశ్వర చారి, ఇంటర్మీడియట్ అధికారి సులోచన రాణి, యువజన సర్వీసు అధికారి పరంధామారెడ్డి, పౌరసర అధికారి డిఎం శ్రీనాథ్ బాబు, సిపిఓ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిన జనసేన నేత రమేష్

నవతెలంగాణ-జూలూరుపాడు



తెలంగాణ ఉద్యమకారుడు, విద్యావంతుడు, జనసేన పార్టీ యువజన విభాగం జిల్లా కో కోర్ కమిటీ సభ్యులు లకావత్ రమేష్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో జనసేన జిల్లా నాయకులు రమేష్, మండల నాయకులు భూక్య కిషన్‌లకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లేళ్ళ వెంకటరెడ్డి మాట్లాడుతూ జనసేన పార్టీలో కీలకంగా పనిచేస్తున్న రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరటం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. గతంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో రమేష్ మాచినేనపేట తండా సర్పంచ్‌గా పోటీ చేశారని, ఏ రాజకీయ పార్టీ మద్దతు, అంగబలం, అర్థబలం లేకపోయినా 326 ఓట్లను సాధించి గ్రామ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారని అన్నారు. రమేష్ చేరికతో పార్టీ బలపడుతుందని, కాంగ్రెస్ పార్టీలో సముచితమైన స్థానం కల్పిస్తామని వెంకటరెడ్డి భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రాందాస్ నాయక్ గెలుపు కోసం పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వేల్పుల నర్సింహారావు, దుద్దుకూరి సుమంత్, నర్వినేని పుల్లారావు, నిమ్మటూరి ముత్తయ్య, అమ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



సీపీఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలోని కాకతీయ నగర్ ఏరియాలో ఇంటింటి ప్రచారం విస్తృతంగా నిర్వహించారు. ఇల్లందు నియోజకవర్గ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న దుగ్గి కృష్ణను గెలిపించాలని కోరుతూ ప్రచారాన్ని నిర్వహించారు. నిత్యం ప్రజా సమస్యల పై పోరాడే కృష్ణకు సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ కార్యవర్గ సభ్యులు మండ రాజన్న, మండల కార్యదర్శి నంబూరి మధు, సీనియర్ నాయకులు వెంకన్న, సీఐటీయూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, వెన్ను మోహన్, రామన్న, రైతు సంఘం మండల కార్యదర్శి మక్కెన తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

పిట్టల అర్జున్ విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం

నవతెలంగాణ-దమ్మపేట



మండలంలోని పెద్ద గొల్లగూడెం గ్రామంలో సీపీఐ(ఎం) అభ్యర్థి పిట్టల అర్జున్ రావు విజయాన్ని కాంక్షిస్తూ ఇంటింటికి తిరిగి సుత్తి కొడవలే నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి పిట్టల అర్జున్ అత్యధిక మెజార్టీతో గెలిపించాలని పార్టీ కార్యదర్శి మోరంపూడి శ్రీనివాసరావు, రావుల శోభన్ బాబు, మారుతి సీతారాములు, మోటే పల్లి ధర్మయ్య, రామకృష్ణ తదితరులు ప్రచారం నిర్వహించారు.



మంత్రులకు సైతం సాధ్యం కాని సమస్యలు నేను పరిష్కరించా

- బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా



నవతెలంగాణ-దమ్మపేట

మండలంలో రాజకీయంగా ఎంతో పేరు ప్రతిష్టలు కలిగిన దసాబ్దాల పాటు మంత్రులుగా పనిచేసిన నాయకులకు సైతం సాధ్యపడని చెయ్యలేని పనులు తాను చేసి పరిష్కారం చూపించానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మెచ్చా నాగేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం మండలంలోని పలు గ్రామాలలో పర్యటించి ఓటర్లను ఓట్లు వేయాల్సిందిగా అభ్యర్థించారు. దమ్మపేట మండల కేంద్రంలో జరిగిన కార్నర్ మీటింగ్‌లో మెచ్చా మాట్లాడుతూ దమ్మపేట గ్రామంలో అతి పురాతన సంతాన వేణుగోపాల స్వామి దేవాలయానికి సంబంధించి సుమారుగా 11 ఎకరాలు భూమి ఆక్రమణకు గురైందని ఆ సమస్యపై గ్రామస్తులు, మండల వాసులు అనేక మంది పెద్ద స్థాయి నాయకులు దగ్గరకు వెళ్ళినప్పటికీ అనేక దశాబ్దాలుగా ఆ సమస్య పరిష్కారం కాలేదని అలాంటి జఠిలమైన సమస్యను ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకువెళ్ళి ఆక్రమణకు గురైన దేవాలయ భూములను సంతాన వేణుగోపాల స్వామి ఆ భూములను సర్వే నిర్వహించి సంతాన వేణుగోపాల స్వామి దేవాలయానికి అప్పగించడం జరిగిందన్నారు. తాను ఏదైనా పట్టుబడితే ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు నిద్రపోయే ప్రసక్తి లేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రైతులతో పాటు యావత్తు ప్రజలు మూడు గంటలు కరెంటే సరిపెట్టుకోవాల్సి వస్తుందన్నారు. సంక్షేమ పథకాలన్నింటికి కాలం చెల్లిపోతుందని నియోజకవర్గ వ్యాప్తంగా తాను చేసిన అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని అన్ని వర్గాల ప్రజలు తనకు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో మరొక్కమారు అసెంబ్లీకి పంపించాలని ఓటర్లను మెచ్చా అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో వగ్గెల పూజ, మండల పార్టీ అధ్యక్షులు దొడ్డాకుల రాజేశ్వరరావు, జడ్పీటిసి పైడి వెంకటేశ్వరరావు, అశ్వారావుపేట నియోజకవర్గ బీఆర్‌యస్ పార్టీ సమన్వయకర్త దారాయుంగంధర్ వైస్ యంపిపి దారా మల్లిఖార్జునరావు, బెక్కం వెంకటేశ్వరరావు, యార్లగడ్డ బాబు, చిన్నశెట్టి సత్యనారాయణ, చిట్టిబాబు, దొడ్డా రమేష్, సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వరరావు, బిఆర్‌యస్ కార్యకర్తలతో పాటు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

పట్టణంలో సీపీఐ(ఎం) ప్రచార హోరు

- గెలుపే లక్ష్యంగా వీధి వీధిలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రేణులు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఎన్నికల ప్రచారానికి గడువు చివరి దశకు చేరుకోవడంతో సీపీఐ(ఎం) పార్టీ శ్రేణులు పట్టణ వ్యాప్తంగా 20 వార్డుల పరిధిలో విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తూ జోరుని పెంచారు. 20 వార్డు కమిటీల ఆధ్వర్యంలో పార్టీ సభ్యులు పెద్ద సంఖ్యలో ఇంటింటికీ వెళ్తూ ఓటర్లని అభ్యర్థిస్తున్నారు. ప్రచార కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు మర్లపాటి రేణుకా, సున్నం గంగా, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు భీమవరపు వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, ఎర్రం శెట్టి వెంకట రామారావు, లీలావతిల ఆధ్వర్యంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు జోన్ కన్వీనర్లు, శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యుల సమూహంతో ఐక్యంగా పట్టణంలోని ప్రతి వీధిలో ప్రతి ఇంటికి వెళ్లి గతంలో సీపీఐ(ఎం) ప్రజాప్రతినిధులు చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తున్నారు. కరోనా కష్టకాలంలో ఐసోలేషన్ సెంటర్లు నిర్వహించడం పనులు కోల్పోయిన పేదలకు నిత్యావసర వస్తువులను అందించడం వంటి సేవా కార్యక్రమాలను ప్రజలకు గుర్తు చేస్తూ ఈ ఎన్నికలలో పోరాడే పార్టీకి ఓటు వేసి కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాలని కోరుతున్నారు. పార్టీ కార్యకర్తలు నిస్వార్థంగా నిర్వహిస్తున్న ప్రచార క్యాంపియన్‌కి ప్రజల నుండి కూడా అదే స్థాయిలో మద్దతు లభిస్తుంది. గత ఎన్నికలతో పోల్చుకుంటే ఈసారి ఎన్నికలలో భద్రాచలం పట్టణంలో సీపీఐ(ఎం)కి భారీ స్థాయిలో ఓట్లు పెరిగా అవకాశం ఉందని ఇప్పటికే రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

సారు..కారు..సర్కారు మనదే

- బీమా కావాలంటే కేసీఆరే రావాలె



నవతెలంగాణ-మణుగూరు

బీఆర్ఎస్ పార్టీతోనే సంక్షేమం అభివృద్ధి చెందుతుందని, 2023 సాధారణ ఎన్నికల్లో సారు...కారు సర్కారు మనదే అని బీమా కావాలంటే కేసీఆర్ సీఎం కావాలని రాష్ట్ర ప్రభుత్వ విప్ పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు అన్నారు. సోమవారం మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని అన్నారం గ్రామంలో రేగా సమక్షంలో అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీకి చెందిన పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసి, మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రకటించిన మ్యానిఫెస్టోలో కెసిఆర్ బీమా పథకం ప్రతి ఇంటికి ధీమాగా మారబోతున్నదన ఆయన అన్నారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పించాలని రేగా ప్రజలను కోరారు.

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : BHUKYA VEERABHADRAM, **BODIPUDI VENKATESHWARA RAO BHAVAN, CPI(M) OFFICE, SUNDARAYYA NAGAR, WYRA, KHAMMAM DIST.**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **WYRA(ST) - 115**

I, BHUKYA VEERABHADRAM **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A)PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	II Addl. JFCM, Khammam	CRIME NO.79/ 2007, (CC NO.227/18)	Pending	447, 448, 149 IPC, Section 3 and 4 of Land grabbing act PS: Khanapuram haveli

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
BHUKYA VEERABHADRAM

Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : PITTALA ARJUN, **MANCHIKANTI BHAVAN, RAMA TALKEES ROAD, KOTHAGUDEM, BHADRADRI KOTHAGUDEM DIST- 507101**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **ASWARAOPETA (ST) - 118**

I, PITTALA ARJUN **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	First Addl. Judicial First Class Magistrate at Kothagudem	229/21 (PT, vide CC No.1392/21)	Pending	188, 269, 270 R/w 149 IPC – PS: Aswaraopet
2	First Addl. Judicial First Class Magistrate at Kothagudem	9/20 (PT, vide CC No.1179/22)	Pending	341, 143, 283 R/w 149 IPC – PS: Aswaraopet
3	First Addl. Judicial First Class Magistrate at Kothagudem	203/19 (PT, vide CC No.1169/22)	Pending	143, 341, 506, R/w 149 IPC - PS: Aswaraopet
4	First Addl. Judicial First Class Magistrate at Kothagudem	64/20 (PT, vide CC No.1661/22)	Pending	341, 143, 283 R/w 149 IPC – PS: Aswaraopet

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
PITTALA ARJUN

తాజా, మాజీ ఎమ్మెల్సీల మధ్య మాటలు యుద్ధం

- వ్యక్తిగత విమర్శలకు పదును పెట్టిన

తాతా మధు, బాలసాని



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

ఎన్నికల ప్రచారానికి మరొక రోజే గడువు మిగిలి ఉండడంతో ఒక పక్కన హెూరా హెూరీగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తూనే ప్రధాన రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు విమర్శలకు పదును పెడుతున్నారు. ప్రధానంగా భద్రాచలం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జిగా వచ్చినటువంటి ఎమ్మెల్సీ తాతా మధు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జిగా వచ్చినటువంటి బాలసాని లక్ష్మీనారాయణలు ఒకరిపై ఒకరు వ్యక్తిగత విమర్శలకు దిగుతూ రాజకీయ వేడిని పెంచుతున్నారు. ఇటీవలే బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ భూక్య శ్వేత ఇంటిపై ఆదివారం అర్ధరాత్రి ఐటీ అధికారులు తనిఖీలు చేయడంతో ఒక్కసారిగా భద్రాచలం రాజకీయం వేడెక్కింది. ఓటమి భయంతోనే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాతా మధు ఈ తరహా దాడులకు దిగుతూ కార్యకర్తను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని విమర్శిస్తూ మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పాత్రికేయులు సమావేశం నిర్వ హించారు. తాతా మధు ఓటమి భయంతోనే ఇటువంటి చర్యలకు దిగుతున్నారని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి పై బాలసాని తనదైన శైలిలో వ్యంగ్యాస్త్రాలతో విమర్శలు కురిపించారు. అధికారం చేతిలో ఉంది కదా అని అధికారులతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలపై దాడి చేస్తే ఎన్నికల తర్వాత తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

అదేవిధంగా తాతా మధు సైతం బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో పాత్రికేయులు సమావేశాన్ని నిర్వహించి బాలసానిపై వ్యక్తిగత విమర్శలు కురిపించారు. గతంలో బాలసాని ఇన్‌చార్జిగా ఉన్న అన్ని ఎన్నికలలో ఆ పార్టీ ఓటమిపాలైందని, ఈసారి కూడా పొదెం వీరయ్య ఓటమికి బాలసాని కారణమౌతాడని తాత మధు ఆరోపించారు. ఎన్నికల వేళలో గెలిస్తే ప్రజలకు ఏం చేస్తామో చెప్పాల్సిన బాధ్యతగల ఎన్నికల ఇన్చార్జిలు అది మరచి వ్యక్తిగత విమర్శలు దిగుతూ ప్రజాసంక్షేమాన్ని గాలికి వదిలేస్తూ వ్యక్తిగత విమర్శలతో పత్రికలలో నిలవాలని చూస్తున్నారని భద్రాచలం పట్టణ ప్రజలు గుసగుసలాడుకుంటున్నారు. మరొక రెండు రోజుల్లో పోలింగ్ ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్-కాంగ్రెస్ పార్టీల మధ్య వివాదాల అంతకంతకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు.



దుమ్ము లేపిన సీపీఐ(ఎం) ర్యాలీ

-ప్రత్యర్థుల గుండెల్లో గుబులు - ఎరుపెక్కిన చెర్ల - సత్తా చాటిన పార్టీ శ్రేణులు

నవతెలంగాణ- చర్ల

భద్రాచలం నియోజకవర్గం సిపిఎం పార్టీ అభ్యర్థి కారం పుల్లయ్య గెలుపు కోసం సోమవారం జరిగిన మోటార్ సైకిల్, ఆటో ర్యాలీ దుమ్ము లేపిందని మండల వ్యాప్తంగా చర్చని ఏమైంది. ఏజెన్సీ ప్రాంతంలో నిరుపేదలకు తమదైన శైలిలో ప్రజా సేవ చేస్తున్న సిపిఎం పార్టీకి ఆదరణ తగ్గలేదని పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. తొలుత తలపెరి బ్రిడ్జి వద్ద నుండి సుమారు 400 మోటార్ సైకిళ్ళు, 150 ఆటోలతో పెద్ద ఎత్తున ర్యాలీ బయలుదేరి అంబేద్కర్ సెంటర్, తాసిల్దార్ సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్ మీదుగా బస్టాండ్ సెంటర్ కు చేరుకుంది. పార్టీకి సున్నం రాజయ్య ,కుంజా బుజ్జి కాలంలో ఎలాగైతే ఆదరణ ముందు అదేవిధంగా పూర్వ వైభవం వచ్చిందని పలువురు రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు. బృందా కారత్ రోడ్ షోలో అల్లూరు మహిళలు స్వాగతం పలుకుతూ పెద్ద ఎత్తున పూలమాల తో స్వాగతం పలికారు. సీపీఐ(ఎం) వర్ధిల్లాలి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకే మన ఓటు, కారంపొలైను గెలిపించాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేసుకుంటూ పలువురుని ఆకర్షిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. వందలాదిగా జనాలు స్వచ్ఛందంగా వచ్చి బహిరంగ సభను జయప్రదం చేశారు. సిపిఎం పార్టీ శ్రేణులు నిరంతర శ్రమ గూర్చి విజయవంతం చేసిన బహిరంగ సభతో ప్రత్యర్థుల గుండెల్లో గుబులు మొదలైంది కేంద్ర కమిటీ సభ్యులు బి.వెంకట్, బండారి రవికుమార్‌లు ద్విచక్ర వాహనం నడిపి సిపిఎం పార్టీ శ్రేణుల్లో మరింత ఉత్సాహాన్ని అందించారు. బహిరంగ సభ నేపథ్యంలో జరిగిన భారీ ర్యాలీతో చర్ల మండల కేంద్రమంతా అరుణమయమైంది. మండల కమిటీ సభ్యులు, డిప్యుటేషన్ శ్రేణులు జిల్లా రాష్ట్ర నాయకులతో సమన్వయం చేసుకొని ఈ బహిరంగ సభను మరింత విజయవంతం చేశారు. ఈ బహిరంగ సభతో కారం పుల్లయ్య విజయం తథ్యమని [illegible] అభిప్రాయపడుతున్నారు.



Format C-1

(for candidate to publish in Newspapers, TV)

Declaration about criminal cases:

(As per the judgment dated 25th September, 2018, of Hon'ble Supreme Court in WP (Civil) No. 536 of 2011 (Public Interest Foundation & Ors. Vs. Union of India & Anr.)

Name and address of candidate : YERRA SRIKANTH, **SUNDARAYYA BHAVAN, NSP COLONY, KHAMMAM - 507002.**

Name of political party : COMMUNIST PARTY OF INDIA (MARXIST) **(Independent candidates should write "Independent" here)**

Name of Election : **TELANGANA STATE LEGISLATIVE ASSEMBLY -2023**

Name of the Constituency : **KHAMMAM - 112**

I, YERRA SRIKANTH **a candidate for the abovementioned election, declare for public information the following details about my criminal antecedents:**

A) PENDING CRIMINAL CASES

Sl No.	Name of the Court	Case No. and dated	Status of Case(s)	Section of Acts concerned and brief description of offence(s)
1	Addl JFCM, Khammam	223/2020 (PT VIDE CC 1760/20)	Pending	188, 269,270 IPC R/W SEC.3OF EPIDAMIC DISEASES ACT 1897
2	Addl JFCM, Khammam	225/2020 (PT VIDE CC 1761/20)	Pending	341, 188, 269, 270 IPC and sec.3 of Epidemic Diseases Act 1897 - PS: KHAMMAM 1T
3	Addl JFCM, Khammam	288/2020 (PT VIDE CC 3090/20)	Pending	341, 188, 269, 270 IPC and Sec.3 of Epidemic Diseases Act 1897 - PS: KHAMMAM 1T
4	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	298/2020 CHARGED ON 21.07.2020 CC NO.3063/2020 PT	Pending	188, 269, 270 IPC, SEC3 OF E.D. ACT 1897 – PS: KHAMMAM 2T
5	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	388/2020 CHARGED ON 23.03.2021 CC NO.918/2020 PT)	Pending	143, 188, 269, r/w 149 IPC SEC.3 OF E.D. ACT 1897 - PS: KHAMMAM 2T
6	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	475/2020 CHARGED ON 30.01.2021 CC NO.404/2020 PT)	Pending	143, 147, 447, 427, r/w 149 IPC. SEC 3 OF PDPP ACT - PS: KHAMMAM 2T
7	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	434/2018 CHARGED ON 15.12.2018 CC NO.72/2019 PT)	Pending	171G, r/w 34 IPC - PS:Khammam 2T
8	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	119/2017 (CASE IS PT VIDE CC NO.563/19)	Pending	501, 505 r/w 34 IPC - PS:Khammam 2T
9	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	453/2019 B/O ON 20.12.2019	Pending	151 Cr.PC
10	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	190/2008 BIND OVER	Pending	151 Cr.PC
11	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	392/2020 (B/O ON 09.08.2020,	Pending	151 Cr.PC - PS:Khammam 2T
12	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	565/2020 (B/O ON 10.12.2020,	Pending	151 Cr.PC - PS:Khammam 2T
13	Fist Addl Judicial Magistrate of first class AT Khammam	379/2021 (B/O ON 02.09.2021,	Pending	151 Cr.PC - PS:Khammam 2T

B) DETAILS ABOUT CASES OF CONVICTION FOR CRIMINAL OFFENCES

Sl No.	Name of Court & punishment impose	Description of offence(s) & punishment imposed	Maximum Punishment imposed
Nill	Nill	Nill	Nill

S/d
YERRA SRIKANTH

మచ్చలేని మనిషి కూనంనేని



- ఎన్నికల ప్రచారంలో కే.నారాయణ

నవతెలంగాణ-కొత్తగూడెం

కాంగ్రెస్, సీపీఐ(ఎం), టీజేఎస్, టీడీపీ, సీపీఐ ఎంఎల్ ప్రజా పంథా పార్టీలు బలపరుస్తున్న సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావు మచ్చలేని మనిషి అని, నిరంతర శ్రామికుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ఈ ప్రాంతంలో పేరుగాంచిన గొప్ప నాయకుడు అని సీపీఐ జాతీయ కార్యదర్శి కే.నారాయణ అన్నారు. సోమవారం కొత్తగూడెం పట్టణంలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పట్టణంలోని కూరగాయల మార్కెట్, రైతు బజార్‌లో ఆయన ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 45 సంవత్సరాలుగా కొత్తగూడెం పట్టణంలోని కార్మిక కర్షక వర్గాలకు వెన్నుదండగా ఉండి వారి సమస్యలపై పోరాటం సాగించిన ఈ నాయకుడికి కొత్తగూడెం ప్రజలు పట్టం కట్టాలని కోరారు. 30న జరగబోవు ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ ప్రచారంలో ఏఐటీయూసీ జిల్లా నాయకులు గెద్దాడ నాగేష్, కూరగాయల సంఘం నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కార్మిక వాడల్లో కూనంనేని ప్రచారం

కొత్తగూడెం ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం కొత్తగూడెంలోని రుద్రంపూర్ రామవరంలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో సింగరేణి కార్మికుల ఉద్దేశించి కూనంనేని మాట్లాడుతూ సింగరేణి సంస్థ కార్మికుల పాలిటి కల్పదేనువని అన్నారు. సింగరేణి కార్మికులను పట్టించుకోకుండా వారి కుటుంబాలను రోడ్డున పడ్డ ప్రభుత్వానికి పట్టకుండా వ్యవహరించిన తీరు కార్మిక లోకానికి తీరని లోటు అన్నారు. సింగరేణి సంస్థలు ఆది పత్యం వహిస్తున్న టీబీజీకేఎస్ యూనియన్ సంస్థలోని అధికారులకు ప్రభుత్వ పెద్దలకు వంతకాగుతుండటం శోచనీయమన్నారు. కంకి కొడవలి గుర్తుపై ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ నేత, మాజీ ఎమ్మెల్సీ పోట్ల సంపూర్ణ మద్దతు

కాంగ్రెస్, ఇతర మిత్రపక్షాలు బలపరిచిన సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కొత్తగూడెం నియోజకవర్గ ప్రజలకు పిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధి ప్రశాంతత, ఆస్తుల రక్షణ కోసం సాంబశివరావు గెలుపు అవసరమని కోరారు. సోమవారం కొత్తగూడెం, విద్యానగర్‌లోని పోట్ల నాగేశ్వరరావు క్యాంపు కార్యాలయంలో సిపిఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ, కొత్తగూడెం అభ్యర్థి కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు ముప్పాళ్ల నాగేశ్వరరావు తదితరులతో పోట్ల సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూనంనేని విజయం కోసం ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలన్నారు. ప్రస్తుత శాసన సభ్యుడు వనమా వెంకటేశ్వరరావు కుటుంబ అరాచకాలను చూసి నియోజకవర్గ ప్రజలు మరో సారి ఆ కుటుంబానికి అవకాశం ఇవ్వకూడదని కోరారు. కాంగ్రెస్ అధికారంలోనికి వస్తే ప్రతీ మహిళా ఖాతాలో నెలకు రూ.2500లు జమ చేస్తారని, రూ.2 లక్షల రుణ మాఫీ అవుతుందని, రైతుబంధు ప్రతీ ఎకరాకు రూ.15,000లు వస్తాయని, ప్రజలు కాంగ్రెస్ బలపరిచిన కూనంనేనికి ఓటు వేయాలన్నారు.

ఈవీఎంలు స్ట్రాంగ్ రూములకు తరలించే వరకూ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొనాలి

- జిల్లా ఎన్నికల అధికారి ప్రియాంక అలా

నవతెలంగాణ-పాల్వంచ



పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ ముగిసిన తదుపరి నియోజకవర్గ రిసెప్షన్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూములకు తరలింపులో రాజకీయ పార్టీల ప్రతినిదులు పాల్గొనాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో 29వ తేదీన పోలింగ్ మెటీరియల్ పంపిణీ, 30వ తేదీన రిసెప్షన్ కేంద్రాల నుంచి ఈవీఎంలు స్ట్రాంగ్ రూములకు తరలింపుపై సాధారణ ఎన్నికల పరిశీలకులు కమల్ కిషోర్, గణేష్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ అజయ్ లాల్ చంద్ సోనే జి, పోలీస్ అబ్జర్వర్లు స్వప్న శేఖర్, జయంత్ సింగ్, రాజకీయ పార్టీల ప్రతినిధితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రానికి 200 మీటర్లు దాటి అనుమతి లేదని, పోలింగ్ కేంద్రం సమీపంలో ఎలాంటి ప్రచారాలు నిర్వహించడానికి అనుమతి లేదని చెప్పారు. రాజకీయ పార్టీలు సహకరించాలని సూచించారు. మెటీరియల్ పంపిణీ, ఈవీఎంలు స్ట్రాంగ్ రూముల తరలింపులో వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేశామని చెప్పారు. పోలింగ్ మెటీరియల్ రిసెప్షన్ కేంద్రాల నుండి స్ట్రాంగ్ రూముకు తరలింపులో జిపిఎస్ వాహనాలతో పాటు రాజకీయ పార్టీల ప్రతినిధుల వాహనాలతో రావాలని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నుంచి లక్ష్మణ్ అగర్వాల్, బీజేపీ నుండి నోముల రమేష్, సీపీఐ(ఎం) నుంచి సత్యనారాయణ, సీపీఐ నుండి జమలయ్య పాల్గొన్నారు

కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు

నవతెలంగాణ-గుండాల



నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా గడప గడపకు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలపై విస్తృత ప్రచారం చేపట్టింది. మండల పరిధిలోని కన్నాయి గూడెం గ్రామంలో సుమారు 10 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరాయి. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కొడెం ముత్యమాచారి, కో-కన్వీనర్ ఎస్కే ఖదీర్ మాట్లాడారు. అన్ని వర్గాల నిరుపేద ప్రజలకు అభయహస్తంగా నిలిచేది పాయం వెంకటేశ్వర్లు అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ ప్రజానీకానికి అమలు చేయబోయే పలు అభివృద్ధి-సంక్షేమ పథకాలను ఓటర్లకు కూలంకషంగా వివరించామని చెప్పారు. ఈ పాదయాత్రలో టీడీపీ, టీజేఎస్, సీపీఐ 6 గ్యారంటీ పథకాలను, బ్యాలెట్ నమూనాపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. పార్టీ మండల సీనియర్ నాయకులు ముత్యయ్య, టీడీపీ మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య, సీపీఐ మండల కార్యదర్శి వాగబోయిన రమేష్, టీజేఎస్ మండల అధ్యక్షులు గొల్లపల్లి రమేష్, మండల కాంగ్రెస్ నాయకులు ఈసం పాపారావు, దార అశోక్, షేక్ ఇస్రార్, షేక్ వాజీద్, టీడీపీ ఉపాధ్యక్షులు ఇల్లందుల అప్పారావు, టీడీపీ పినపాక నియోజకవర్గ సమన్వయ కర్త ఇల్లందుల నరసింహులు, నాయకులు పాల్గొన్నారు.

రెండు హెలికాప్టర్లకు ఒకే పర్మిషన్...

- లాండ్ సమయంలో రెడ్ సిగ్నల్ చూపించిన రేవంత్ రెడ్డి హెలికాప్టర్
- దిగలేక గగనతలంపై మూడుసార్లు చెక్కర్లు కొట్టి తిరుగుపయణం
- నిరాశపడ్డ పార్టీ శ్రేణులు, ప్రజలు

నవతెలంగాణ-ఇల్లందు

ఇల్లందు అసెంబ్లీ అభ్యర్థి కోరం కనకయ్య విజయాన్ని కాంక్షిస్తు సోమవారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి రోడ్ షో, కార్నర్ మీటింగ్ నిర్వహించాల్సి ఉంది. కాంగ్రెస్ పార్టీ నేతల అవగాహన లోపం, రెడ్ సిగ్నల్ రావడంతో హెలికాప్టర్ ఇల్లందులో ల్యాండ్ కాలేదు. పోలీసులు తెలిపిన వివారాల ప్రకారం టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర ప్రచార కమిటి కో చైర్మెన్ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిల హెలికాప్టర్లు హైదరాబాద్ నుండి సోమవారం రెండు ఇల్లందుకు వచ్చాయి. రెండు హెలీ కాప్టర్లు ల్యాండ్ కావడానికి ఒకే పర్మిషన్ తీసుకున్నారు. వాస్తవానికి రెండింటికి వేరువేరు పర్మిషన్ తీసుకుంటేనే సిగ్నల్స్ వచ్చి ల్యాండ్ అవుతాయని తెలిసింది. జెకే ఏరియా, 24ఏరియాలలో హెలికాప్టర్‌లు ల్యాండ్ కావాల్సి ఉంది. ఇల్లందు జెకే ఏరియా సింగరేణి ఆటస్థలంలో రేవంత్ రెడ్డి హెలీ కాప్టర్ ల్యాండ్ కావాల్సి ఉండగా సుమారు 11గంటలకు పొంగులేటి ప్రయానిస్తున్న హెలికాప్టర్ జెకేలో ల్యాండ్ అయింది. అనంతరం 12గంటలకు రేవంత్ రెడ్డి ప్రయానిస్తున్న హెలికాప్టర్ ఇల్లందు గగనతలంపైకి వచ్చింది. ప్రజలు చూసి కేరింతలు కొట్టారు. హెలికాప్టర్ వెళ్లిపోయింది. 24 ఏరియాలో, జెకే ఏరియాలో ల్యాండ్ అవుతుండగా రెడ్ సిగ్నల్ వచ్చింది. దీంతో ల్యాండ్ కాలేదు. కార్నర్ మీటింగ్ జరగనున్న గగనతలంలో మళ్లీ చెక్కర్లు కొట్టింది. ఇలా మూడుసార్లు చెక్కర్లు కొట్టింది. ఇల్లందులో ల్యాండ్ చేసే వీలుకాక తిరుగుపయనమై మర్రిపెడ బంగ్లా సభకు వెళ్ళిపోయారు. రేవంత్ రెడ్డిని చూడటానికి భారీగా జనం తరలివచ్చారు. నియోజకవర్గంలోని 5 మండలాల నుండి పార్టీ శ్రేణులు, జనరల్ పీపుల్స్ కార్నర్ మీటింగ్‌కు హాజరయ్యారు. జగదాంబ సెంటర్ కిక్కిరిసిపోయింది. రేవంత్ రెడ్డి రాకపోవడంతో పార్టీ శ్రేణులు, ప్రజలు నిరాశపడ్డారు.



పొంగులేటి శీనన్న భారీ మెజారిటీని కాంక్షిస్తూ యువకుల జోష్..

- శరత్ చంద్ర ఆధ్వర్యంలో ఆల్ ది బెస్ట్ కేక్ కట్ చేసిన ప్రసాద్ రెడ్డి, దయాకర్ రెడ్డి

ఖమ్మం రూరల్: కాంగ్రెస్ పాలేరు అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. యువజన నేత పెరుమాళ్ళపల్లి శరత్ చంద్ర ఆధ్వర్యంలో సోమవారం రాత్రి ఆల్ ది బెస్ట్ వేడుక నిర్వహించారు. ప్రత్యేక కేకును కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి, క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి కట్ చేశారు. యువకులు అధిక సంఖ్యలో హాజరై..జై శీనన్న జై జై శీనన్న నినాదాలతో హోరెత్తించారు. అనంతరం పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ.. రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని, మీ శీనన్న అందరికీ అందుబాటులో ఉండి సంక్షేమ పాలన అందిస్తారని తెలిపారు.

సీపీఐ అభ్యర్థికి ఫార్వర్డ్ బ్లాక్ మద్దతు..

నవతెలంగాణ-కొత్తగూడెం



కొత్తగూడెంలో సిపిఐ అభ్యర్థి కూనంనేని సాంబశివరావుకు ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ సంపూర్ణ మద్దతునిస్తున్నట్లు ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు రాంరాజ్ తెలిపారు. కొత్తగూడెంలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇండియా కూటమిలో భాగస్వామిగా ఉన్న ఫార్వర్డ్ బ్లాక్ వామపక్ష పార్టీలు పోటీ చేసే చోట పోటీ చేయకూడదని నిర్ణయించిందని ఇందుకు విరుద్ధంగా తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి వ్యవహరిస్తున్నారని రాంరాజ్ ఆరోపించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి పార్టీ నియమ నిబంధనలను ఉల్లంఘించారని పార్టీ సభ్యత్వం లేని వ్యక్తులకు బీఫాం ఎలా కేటాయించారని ఆయన ప్రశ్నించారు. నేతాజీ ఆశయాలతో పనిచేస్తున్న ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ బీ-ఫాం ఒక వామపక్ష వ్యతిరేకికి కేటాయించడం ఏమిటని..? ఆయన ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి సురేందర్ రెడ్డి పార్టీకి బలమున్న చోట అభ్యర్థులను పోటీకి పెట్టకుండా బీఫాంలు అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. ఈ క్రమంలోనే కొత్తగూడెం బీఫాం సైతం అమ్ముకున్నాడని రాంరాజ్ ఆరోపించారు. ఇందుకు సంబంధించి కేంద్ర కమిటీ కార్యదర్శి దేవరాజుకు లిఖిత పూర్వక ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఫార్వర్డ్ బ్లాక్ కార్యకర్తలు కూనంనేని విజయానికి కృషి చేస్తారని పార్టీ బీఫాం తెచ్చుకున్న వ్యక్తి కొత్తగూడెంలో కనీసం ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ పేరు కూడా చెప్పడం లేదని ఇటువంటి వ్యక్తికి ఒక విప్లవ పార్టీ గుర్తును కేటాయించడం శోచనీయమన్నారు. దీనిపై కేంద్ర కమిటీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ మీడియా సమావేశంలో సిపిఐ జాతీయ కార్యదర్శి కె.నారాయణ పాల్గొన్నారు.

పరిశ్రమలు నెలకొల్పుదాం మన పిల్లలకు ఉపాధి కల్పిద్దాం

- సీపీఐ(ఎం) అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించుకుందాం
- తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్

నవతెలంగాణ-ఇల్లందు



ఓటరు మహాశయులారా! 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో మన ఓటుతో మన భవిష్యత్తు చక్కదిద్దుకుందాం. నియోజకవర్గంలో పరిశ్రమలు నెలకొల్పుదాం. మన పిల్లలకు ఉపాధి కల్పిద్దామని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ్ శోభన్ ఓటర్లను కోరారు. స్థానిక కార్యాలయంలో సోమవారం నవతెలంగాణతో మాట్లాడారు. ప్రజా సేవకు అంకితమైన శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించుకుందామన్నారు. నేడు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు కోకొల్లలుగా ముందుకు వస్తున్నాయి. గత ప్రభుత్వాలు అనుసరించిన విధానాల వల్ల సమస్యలు పరిష్కారం కాకపోగా మరిన్ని సమస్యలు పెరుగుతున్నాయి. విత్తనాలు మొదలు మార్కెట్ వరకు అను నిత్యం అనేక సమస్యలతో బాధలు పడుతున్న రైతులు నిరాశ, నిస్పృహలకు గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వ్యవసాయాన్ని వదిలి వేసి ఇతర రంగాలకు తరలిపోతున్నారు. 2018 వరకు కరువులు, ఆ తరువాత నుండి నేటి వరకు వరదల వల్ల పంటల నష్టం వాటిల్లినా కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం ఇవ్వలేదన్నారు. కనీసం నష్టం అంచనా కూడా వేయలేదు. ముఖ్యమంత్రి ప్రకటించిన ఎకరాకు రూ.10,000ల పరిహారం కాగితాలకే పరిమితం అయిందన్నారు. తదితర సమస్యల పరిష్కారానికి రైతు సంఘం రాజీలేకుండా ఉద్యమాలు సాగిస్తున్నదన్నారు. ఆకర్షణీయ మ్యానిఫెస్టోల ద్వారా పాలక వర్గాలు చేస్తున్న మోసాలను గమనించి, రైతుల కోసం పాటు పడుతున్న ఇల్లందు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించాలన్నారు.

టేకులపల్లి : 30న తెలంగాణ శాసన సభకు జరుగు ఎన్నికలలో మన భవిష్యత్తు చక్కదిద్దుకునే విధంగా ప్రజా సేవకు అంకితమైన ఇల్లందు శాసనసభ నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణను గెలిపించుకుందమని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్ సోమవారం ఇల్లందు నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ అభ్యర్థి దుగ్గి కృష్ణ సుత్తి కొడవలి నక్షత్రంగుర్తు పై అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని తెలంగాణ రైతు సంఘం ఓటరు మహాశయులకు విజ్ఞప్తి చేశారు.



30 కుటుంబాలు కాంగ్రెస్ లోకి..

- ప్రసాద్ రెడ్డి, రాయల సమక్షంలో చేరికలు..

తిరుమలాయపాలెం: మండలంలోని దమ్మాయి గూడెంలో బీఆర్ ఎస్ కు చెందిన 30 కుటుంబాల వారు ఉన్నం రాజశేఖర్, వేముల ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ లో చేరారు. వీరికి కాంగ్రెస్ నేత రాయల నాగేశ్వరరావు తో కలిసి ఆపార్టీ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి సోమవారం ఖమ్మం రూరల్ సాయి గణేష్ నగర్ లోని పార్టీ క్యాంప్ కార్యాలయంలో కండువాలు కప్పి ఆహ్వానించారు. హస్తం గూటికి చేరిన వారిలో వార్డు సభ్యురాలు రమిజానీ, కేసీఆర్ సేవాదళ్ మైనారిటీ సంఘం జిల్లా అధ్యక్షుడు షకీల్ పాషా, వీరెల్లి ఉపేందర్, లాల్ బీ, శాబీరా బీ, తాజుద్దీన్, నాగుల్ మీరా, కస్తూరమ్మ, ఉన్నం సత్యనారాయణ తదితరులు ఉ న్నారు. ఎమ్మెల్యే పట్టించుకోలేదని ఆవేదన..: కాంగ్రెస్ లో చేరిన వారు మాట్లాడుతూ.. ప్రజలను పట్టించుకోకుండా ఎమ్మెల్యే ఇబ్బందులకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. పొంగులేటి ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ..: రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో మీ శీనన్న అందరికీ అండగా వుంటారని అభయం ఇచ్చారు. భారీ మెజారిటీ తో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.

మళ్లీ కేసీఆర్ వస్తేనే రైతు సంక్షేమం

- రైతులకు వెన్నుదన్నుగా పెట్టుబడి సాయం
- బీఆర్ఎస్ అభ్యర్థి వనమా వెంకటేశ్వరరావు



నవతెలంగాణ-పాల్వంచ

రైతుబంధు పథకాన్ని దేశంలోనే తొలిసారిగా తెచ్చింది కేసీఆర్ అని కొత్తగూడెం నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన మాట్లాడుతూ రైతులకు పంట సాయానికి ఎకరానికి 10,000 ఇస్తున్న మన ప్రభుత్వం రేపు అధికారంలోకి రాగానే ఎకరానికి 12000 చేసి 2028 వరకు ఎకరానికి 16000 రైతుబంధు సాయం అందిస్తుంది మన బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలి అంటే, మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే రావాలి ఆశీర్వదించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతులకే కాకుండా అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలతో లబ్ధి పొందుతున్నారని సంపద సృష్టించి సంక్షేమ ఫలాలను కేసీఆర్ పంచుతున్నారని చెప్పారు. మళ్లీ మూడోసారి ముచ్చటగా కేసీఆర్ ప్రభుత్వం వస్తేనే రాష్ట్రంలో అభివృద్ధి వేగవంతమవుతుందని సంక్షేమ పథకాలు అన్ని వర్గాల పేరుకు చేరుతాయని అన్నారు. కారు గుర్తుపై ఓటు వేసి నాతోపాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి చేయాలని ఆయనే విజ్ఞప్తి చేశారు.

నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

నవతెలంగాణ-చింతకాని

మధిర అసెంబ్లీ నియోజకవర్గం సిపిఐ(ఎం) అభ్యర్థి పాలడుగు భాస్కర్ విజయాన్ని కాంక్షిస్తూ మంగళవారం మండల వ్యాప్తంగా సిపిఐ(ఎం) మండల కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మడిపల్లి గోపాలరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 9 గంటలకు పాతర్లపాడు నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ నాగులవంచ, సీతంపేట, తిమ్మినేనిపాలెం, తిరుమలాపురం, మత్కేపల్లి, జగన్నాధపురం, పందిళ్ళపల్లి, బొప్పారం, గాంధీనగర్ కాలనీ, రామకృష్ణాపురం, బసవాపురం, కొదుమూరు, లచ్చగూడెం, నేరడ, కోమట్లగూడెం, నాగిలిగొండ, ప్రొద్దుటూరు మీదుగా చింతకాని వరకు జరుగుతుందని ఈ బైక్ ర్యాలీలో పార్టీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని మడిపల్లి కోరారు.

3 వేల రూపాయలు మీ జీవితాలను మార్చలేవు

- పదవులు అమ్ముకునే వారికి ఓట్లేసి మోసపోవద్దు
- అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉంటేనే పేదలకు మేలు
- మీ భవిష్యత్తు కోసం ఉద్యమించే సిపిఐ(ఎం)కే ఓటేయండి
- సీపీఐ(ఎం) పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం



నవతెలంగాణ-నేలకొండపల్లి

"గ్రామాలలో ఇప్పటికే కోట్లు కుమ్మరించి ఓట్లు దండుకొనే కార్యక్రమం మొదలైంది. ఓటుకు 3 వేల రూపాయల చొప్పున పంపిణీ చేస్తున్నారు. రేపు పొరపాటున పదవి దక్కిన తర్వాత వేల కోట్ల రూపాయలు దోచుకునేందుకు ఈ కాంట్రాక్టర్లు ప్రయత్నిస్తారు. ప్రజలు ఈ విషయాలను అర్థం చేసుకోవాలన్నారు. పదవి దక్కిన తర్వాత రాష్ట్రంలో అధికార పీఠం ఎక్కే పార్టీ వైపే ఈ నాయకులు తమ స్వార్థం కోసం, కాంట్రాక్టుల కోసం, డబ్బు సంపాదన కోసం పార్టీ ఫిరాయించడం ఖాయం. అసెంబ్లీలో కమ్యూనిస్టులు ఉంటేనే పేదలకు మేలు జరుగుతుంది" అని సిపిఐ(ఎం) పాలేరు నియోజకవర్గ అభ్యర్థి తమ్మినేని వీరభద్రం అన్నారు. సోమవారం మండలంలోని చెరువు మాదారం, రాజారాంపేట, కొంగర, కట్టుకాచారం, అప్పలనరసింహపురం గ్రామాలలో ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదురేగి పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన ఎన్నికల సభలో ఆయన మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజా సమస్యలు విస్మరించిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని, అది కేవలం ఎర్రజెండా సిపిఐ(ఎం)కే ఉందన్నారు. కష్టజీవుల సమస్యల పరిష్కారమే ఎజెండగా తీసుకొని రాష్ట్రంలో 19 స్థానాలను సిపిఎం పోటీ చేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో సిపిఐ(ఎం) అధికారంలోకి రాకపోయినా, చట్టసభలలో ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా అధికారం చేపట్టే పార్టీలకు అసెంబ్లీలో వారి మెడలు వంచి ప్రజా సమస్యల పరిష్కారానికి నిత్యం కృషి చేస్తుందన్నారు. అసెంబ్లీలో పోట్లాడే వాడు, అడ్డు తగిలేవాడు, ప్రశ్నించేవాడు లేకపోతే పాలక పార్టీలు వారి ఇష్టారాజ్యంగా ప్రజా సంపదను దోపిడీ చేస్తారన్నారు. అందుకే తగిన సంఖ్యలో కమ్యూనిస్టులను అసెంబ్లీకి పంపించాల్సిన అవసరాన్ని విజ్ఞులైన ఓటర్లు ఇప్పటికైనా గుర్తించాలన్నారు. పాలేరులో నేడు పోటీ చేస్తున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కందాల ఉపేందర్‌రెడ్డి ఏనాడైనా రోడ్డెక్కి ఉద్యమాలు, ధర్నాలు, ఆందోళన చేశారా? అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించిన దాఖలాలు ఉన్నాయా? అంటూ ప్రశ్నించారు. కందాల కాంగ్రెస్లో గెలిచి బిఆర్ఎస్‌లో చేరారని, గతంలో సిపిఎం మద్దతుతో వైయస్సార్ పార్టీ తరపున ఎంపీగా గెలిచిన పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తన అవకాశవాదం కోసం సిపిఐ(ఎం)ను, వైసీపీని మోసం చేసి బీఆర్ఎస్‌లో చేరారన్నారు. ఇట్లాంటి రంగులు మార్చే రాజకీయాలను ప్రజలు నమ్మి మోసపోవద్దన్నారు. ప్రచారంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్, జిల్లా నాయకులు గుడవర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కేవీ రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, రచ్చ నరసింహారావు, దుగ్గి వెంకటేశ్వర్లు, భూక్య కృష్ణ, పగిడికత్తుల నాగేశ్వరరావు, మారుతి కొండలరావు, శీలం అప్పారావు, డేగల వెంకటేశ్వరరావు, మందడపు మురళీకృష్ణ, ఎరదేశి నరసింహారావు, ఎస్‌కె మజీద్, భాగం హేమంత్, ఉడుం బ్రహ్మం, పాలకుర్తి బోడయ్య, నూకతోటి లక్ష్మయ్య, ఎస్.కె నవాబ్, మహమూద్, నాగవెల్లి తిరపయ్య, పోతనపోయిన పెరుమాళ్ళు, కంటూ పుల్లయ్య, ముక్కరాల నరసింహారావు, బోయిన పరంధామయ్య, పిల్లి నాగేశ్వరరావు వీరబాబు, ఏసోబు, కూచిపూడి శ్రీదేవి కొప్పుల జానకి తదితరులు పాల్గొన్నారు.